

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 50 • పేజీలు : 12 • బుధవారం 20 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- పోలవరం పూర్తయితే కరవుకు మంగళం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులు రెండు కళ్లు
- ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాం..
- పోలవరం ఆలస్యం అవుతుందనే పట్టిసీమ ద్వారా నీళ్లు
- 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం..
- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ
- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం..
- తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం పూర్తయ్యేది..
- రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించాలని చంద్రబాబు పిలుపు





# ఎపికి పోలవరం జీవనాడి

## సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక):** పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి మిగతా 7లో

## నింగిలోకి దూసుకుపోయిన

# జీశాట్-20

- నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్
- విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో..
- జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు
- విమానాల్లో వైఫై సేవలు మరింత విస్తృతం?
- ఇస్రో, స్పేస్ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం



**న్యూఢిల్లీ,నవంబర్ 19:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది.అమెరికాలోని మిగతా 7లో

# మరోసారి డీప్‌ఫేక్ వ్యవహారం

- శక్తికాంతదాస్ డీప్‌ఫేక్ వీడియోలు..
- ప్రజలకు ఆర్‌బిఐ అలర్ట్



**ముంబయి,నవంబరు 19 :** డీప్‌ఫేక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం కలకలం రేపుతోంది. పెట్టుబడి సలహాలు మిగతా 7లో

# థాయిలాండ్‌లో నరకయాతన

- 80 గంటల పాటు చిక్కుకున్న ప్రయాణికులు




**న్యూఢిల్లీ,నవంబర్ 19:** థాయ్‌లాండ్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. విమానంలో పలుమార్లు సాంకేతిక లోపం తలెత్తడంతో వారంతా 80 గంటలుగా ఆ దేశంలోనే చిక్కుపోయారు. ఈ మేరకు మిగతా 7లో

# అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

- ఇంకా రాజధానిగా కొనసాగించాలా..
- వైరల్‌గా మారిన శశిథరూర్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబర్ 19 :** అత్యంత కాలుష్య నగరంగా మారిన ఢిల్లీని రాజధానిగా ఇంకా కొనసాగించడం అవసరమా మిగతా 7లో

## గ్రామాలను పరిశుభ్రంగా

# ఉంచాలి..



- పంచాయతీల్లో డంపింగ్ యార్డ్‌ల అవసరాన్ని గుర్తించాం..
- డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అందరి బాధ్యత..
- 15 పంచాయతీలు కలిపి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం
- త్వరలో డంపింగ్ యార్డ్‌లపై ఒక విధానం తెస్తాం
- శాసనమండలిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రత్రిక):** గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మిగతా 7లో



## విశాఖలో అత్యాచార

# ఘటన..

- అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలి
- విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం
- హోంమంత్రి అనిత

7లో

## ఎంపీ అవినాశ్‌రెడ్డికి

# సుప్రీం నోటీసులు

- వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..- తదుపరి విచారణ మార్చికి వాయిదా





**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రత్రిక):** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మిగతా 7లో

## వణికిస్తున్న

# చలి..

- తెలుగు రాష్ట్రాల్లో రాత్రివేళ కనిష్ట ఉష్ణోగ్రతలు..
- డిసెంబర్-జనవరి నాటికి తీవ్రమయ్యే అవకాశం



**అమరావతి,నవంబర్ 19 (ఆంధ్రప్రత్రిక):** తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. రెండురోజులుగా ఉష్ణోగ్రతలో మార్పులు చోటు మిగతా 7లో

## హిందూ ధర్మాన్ని

# కాపాడాలి

- టీటీడీలో అన్యమతస్తుల అంశంపై..
- గతంలోనే సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టాం
- టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాం
- టీటీడీ బోర్డు నిర్ణయాలపై పురంధేశ్వరి ట్వీట్



**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రత్రిక):** కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు సారథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త పాలక మిగతా 7లో

## తక్షణమే ఆ కట్టడాలను

# కూల్చేయాలి..



- కల్వరి టెంపుల్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు..!
- కల్వరి టెంపుల్ యాజమాన్యాలకి నోటీసులు జారీ
- విచారణను 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు

**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రత్రిక):** కల్వరి టెంపుల్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించారంటూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గుంటూరు జిల్లా నంబూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కల్వరి టెంపుల్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవు మిగతా 7లో



## 'మహా'లో నేడే

# పోలింగ్

- 288 స్థానాలకు పోటాపోటీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం..
- వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

**ముంబై,నవంబరు 19 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, మిగతా 7లో

## 25 నుంచి శీతాకాల

# సమావేశాలు



- ఈ నెల 24న అఖిలపక్ష పార్టీల భేటీ..
- 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు
- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,నవంబరు 19 :** పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ఎదురవుతున్న సవాళ్లు!

మన దేశమే కాదు,ప్రపంచ దేశాలన్నింటినీకొన్ని అంశాలు భయపెడుతున్నాయి. వాటి స్థాయి,స్థానం ఒక్కొక్క దేశంలో ఒక్కొక్కరకంగా ఉన్నప్పటికీఅవి విసిరే సవాళ్లకు మనం సమాధానాలతో,పరిష్కార మార్గాలతో సిద్ధం కావాలి.ఆర్థిక,రాజకీయ అవినీతి, నేరాలు,హింస,ఆర్థిక మాంద్యం,ద్రవ్యోల్బణం,నిరుద్యోగం,పర్యావరణంలో మార్పులు, కాలుష్యం,ధరల పెరుగుదల,పేదరికం,సాంఘిక అసమానతలుమొదలైనవి ప్రధానంగా కనిపిస్తున్నాయని వివిధ అధ్యయన నివేదికలు హెచ్చరిస్తున్నాయి.ఇవి చాలావరకూ అన్ని దేశాల్లో ఉన్నప్పటికీ,కొన్ని దేశాలను కొన్ని సమస్యలు మరీ ఇబ్బంది పెడుతున్నాయి.ఫ్రాన్స్, కెనడా, అమెరికా, అర్జంటీనా ,ఆస్ట్రేలియా, జర్మనీ,బ్రిటన్, పోలాండ్, సింగపూర్,టర్కీతో మొదలైన దేశాలతో పాటుభారత్ లోని పరిస్థితులపైన కూడా అధ్యయనాలు జరిగాయి, పరిశోధనలు జరుగుతున్నాయి. కోవిడ్ ముప్పు,రష్యా -ఉక్రెయిన్ యుద్ధం మొదలైనవి తెచ్చిన కష్టాలు, చూపిన ప్రభావాలు అన్నీఇన్నీ కావు. మధ్యమధ్యలో వచ్చే వరదలు,భారీ వర్షాలు వంటిప్రకృతి వైపరీత్యాలుకూడా అదనపు తలనొప్పులుగా మారుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాల వల్లకొన్ని వస్తువులు,వ్యవసాయ దిగుబడుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.నేరాలు,హింసతో ఫ్రాన్స్ ఉక్కిరిబిక్కిరవుతోంది.కెనడాలో పర్యావరణంలోవస్తున్న మార్పులు పెనుసవాళ్లు విసురుతున్నాయి.అర్జెంటీనా నుంచి భారత్ వరకూ అనేక దేశాలుద్రవ్యోల్బణాన్ని,ధరల పెరుగుదలనుఎదుర్కొంటున్నాయి. కోవిడ్ కాలంలో అమలుచేసిన ఉద్దీపన పథకాలు మన దేశంలో ద్రవ్యోల్బణం, అధిక ధరల సమస్యలను సృష్టించాయి.నిరుద్యోగం మన దేశం ఎదుర్కొంటున్నవాటిలోరెండో సమస్య.సంఘటిత రంగాల్లోనూ,అసంఘటిత రంగాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇంకా ఎంతో మెరుగుపడాల్సివుంది.జాబ్ మార్కెట్ లోపోటీ పెరుగుతోంది.ఉద్యోగార్థుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది.దానితో సమానంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ కల్పన జరగడం లేదు.నాణ్యత కూడా సవాలుగానే మారు తోంది. వీటన్నింటి విషయంలో ఇటీవల కాలంలో కొంత మెరుగుదల కనిపిస్తున్నా,అది సరిపోదు.వచ్చే త్రైమాసికంలోఉద్యోగ ఉపాధి రంగాల్లో, ద్రవ్యోల్బణంలో కొన్ని సత్ఫలితాలు రావచ్చునని కొందరు నిపుణులు జోస్యం చెబుతున్నారు. ప్రపంచంలోని 29దేశాలు ఆర్థికంగా మంచిదారిలోనే ప్రయాణం చేస్తున్నాయని వినవస్తున్న మాటలు కొంత ఆనందాన్ని కలిగిస్తున్నాయి.అందులో మనం కూడా వున్నామన్న సంగతి మరింత సంతోషాన్నిస్తోంది.సింగపూర్,భారతదేశం,ఇండోనేషియా దేశాల ఆర్థిక ప్రయాణంపైప్రపంచ ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు.అందులో మనది అతిపెద్ద మార్కెట్.జపాన్,కొరియా దేశాల పరిస్థితి ఏమాత్రం బాగాలేదు.టర్కీ,నెదర్లాండ్స్ పరిస్థితి కూడా అంతే.అమెరికా, స్పెయిన్,కొలంబియాలో కొంత మెరుగైన వాతావరణం అలుముకుంటున్నా, ఆర్థికమాంద్యం భయపెడుతూనే వుంది. ఏదిఏమైనా 2023-24 ఆర్థిక సంవత్సరం సవాళ్ళను విసిరింది.2024-25 ప్రపంచం ప్రగతి వైపు నడుస్తుందని ఆకాంక్షిద్దాం. దీనికి తోడు సమాజం,పర్యావరణం,ప్రకృతి, మానవప్రకృతి ఎప్పటికప్పుడుకొత్త పాఠాలు నేర్పుతూనే వున్నాయి.ప్రస్తుతం,ఆర్థికంగా మనదేశం ఐదవ స్థానంలో వుంది. ఇక్కడి నుంచి నాల్గవ స్థానంత్వరలోనే చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మూడవ స్థానానికి ఎదగడానికి కూడా ఎక్కువ కాలం పట్టదని అభిలషిద్దాం.అగ్రస్థానం చేరాలన్నది మన మహదాశయం. ఆశనిరాశలు,వెలుగునీడల మధ్య సాగే కాలగమనంలో లోకమంతా చల్లగా వుండాలని కోరుకుందాం.సర్వేజనా సుఖినో భవంతు.

# హద్దులు దాటుతున్న రాజకీయాలు!

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటుంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నకుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు.

# వరద సాయంపై బురద రాజకీయం..

## వరద సాయంపై బురద రాజకీయం చేస్తున్న వారికి ఈ గణాంకాలు అర్థం అవుతాయా?

నిబంధనల మేరకు పరిహారం... సిఎం ఆదేశాలతో మరికొంత సాయం... మానవీయ కోణంలో ఇంకొంత తోడ్పాటు... వంద శాతం నష్టపరిహారం అందింది. ఏ ఒక్కరినీ వదిలిపెట్టలేదు. ఒకటికి రెండు సార్లు అవకాశం ఇచ్చి మరీ వరద నష్టం గణన చేసారు. దేశ చరిత్రలోనే ఇంతకు ముందెన్నడూ లేని రీతిన విజయవాడ వరద బాధితులకు న్యాయం జరిగింది. ఒకటి రెండు కాదు, రూ.238.38 కోట్లు బాధితుల ఖాతాలకు నేరుగా చేరాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తన నివాసాన్ని వదిలి, పది రోజులు బెజవాడ కలెక్టరేట్ ను కార్యాలయంగా మార్చుకుని పనిచేసారు. రాష్ట్ర యంత్రాంగం అంతటినీ బెజవాడలో మొహరింపచేసారు. పనులు పూర్తి అయ్యాకే ఇంటి ముఖం పట్టారు. అయినా ఆందోళనలు, ధర్నాలు, ఎందుకు జరుగుతున్నాయి? ప్రభుత్వం ఇంత చేసినా రాజకీయ స్వార్ధం కోసం సగటు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదెవరు? కేవలం తమ ఉనికిని కాపాడుకోవటమే ధ్యేయంగా వారిని ఎగదోస్తున్న దెవరు? నిజాలను పక్కదారి పట్టిస్తున్న వారికి వాస్తవ గణాంకాలు తెలుసా? ఎన్డిఆర్ఎఫ్ నిబంధనలను మించి సాయం అందిందని వారు గుర్తించగలరా? కొత్త జివోలు మంజూరు చేసి మరీ ప్రతి ఒక్కరికీ సాయం అందించేలా ముఖ్యమంత్రి తీసుకున్న చర్యల గురించి వారికి అవగాహన ఉందా? ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్న నాయకుల మాటలకు అడ్డుకట్ట పడవలసిన అవసరం ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అందిస్తున్న గణాంకాలు ఇలా ఉన్నాయి. విజయవాడ వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మరో సారి స్పష్టం చేసింది. పరిహారం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఇప్పటికీ అవకాశం ఉందని, నిజమైన బాధితులకు అండగా ఉండాలని సిఎం అదేశించారని అధికారులు తెలిపారు. కొందరు వ్యక్తులు ఎటువంటి వరద నష్టానికి గురి కాకున్న, ప్రభుత్వం అందిస్తున్న గణనీయమైన పరిహారం పొందాలన్న దురాశతో, కుట్రపూరితంగా ధర్నాల పేరిట ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వస్తున్నారని ఆశాఖ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిఎం ఆదేశాల మేరకు గణన సమయంలో ఇళ్లలో లేని వారికి పలు మార్లు అవకాశం కల్పించామని, అర్హుల జాబితాలను వార్డు సచివాలయాలలో ప్రదర్శించి పారదర్శకంగా వ్యవహరించామంటున్నారు. అప్పటికీ మిగిలి పోయిన వారి కోసం ప్రత్యేకంగా పిజిఆర్ఎస్ విధానాన్ని సృష్టించామని పేర్కొన్నారు. వరద ప్రభావిత వార్డులలో 100 శాతం సంతృప్తత లభించింది. నిజంగా ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ ఉపశమనం లభిస్తుందని, ప్రభావితం కాని వారు వందసార్లు వచ్చి ధర్నా చేసినా వారు ఎప్పటికీ పరిహారం పొందలేరన్న విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఎన్డిఆర్ఎఫ్ నిబంధనలను మించి వరద సహాయ పరిహారం చెల్లించామని, భారత దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా మొదటి, ఆపై అంతస్తులు, ద్విచక్ర వాహనాలు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు సైతం ముఖ్యమంత్రి సూచనలతో పరిహారం చెల్లించారు. భారీ వరదల కారణంగా విజయవాడ నగరంలో 2.09 లక్షల జనాభా నివసించే 32 వార్డుల్లో 11 వార్డులు (1, 30, 32, 57, 58, 59, 60,61,62,63 64) తీవ్రంగా ప్రభావితమయ్యాయి. జివో నెంబర్ 5ను అనుసరించి ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2 రోజుల కంటే ఎక్కువ కాలం ఇళ్లు ముంపునకు గురైతే పరిహారంకు అర్హులుకాగా, వరద తీవ్రతను దృష్ట్యా ప్రభుత్వం జివో నెంబర్ 13 జారీ చేసి బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయి ఉపశమనం లభించేలా పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక ప్యాకేజీని నిర్దేశించింది. పెంచిన నష్టపరిహారం మేరకు నీట మునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25,000, మొదటి అంతస్తు, పైన ఉన్న ఇండ్లకు రూ. 10,000, చిరు దుకాణాలకు రూ. 25, 000 చెల్లించారు. రూ. 40 లక్షల టర్నోవర్ కలిగిన చిన్న తరహా పరిశ్రమలు, నమోదిత వాణిజ్య సంస్థలకు రూ.50,000, రూ. 40 లక్షల నుండి రూ. 1.50 కోట్ల టర్నోవర్ కలిగిన వాటికి లక్ష, రూ.1.50 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలకు లక్షన్నర, పాడైన ద్విచక్ర వాహనాలకు రూ. 3వేలు, ఆటో రిక్షాలకు పదివేలు, తోపుడు బండ్లకు రూ.20వేలు జమ చేసారు. దేశ చరిత్రకలోనే 1,46,318 మంది లబ్ధిదారులకు 238.38 కోట్లు ప్యాకేజీ ఇచ్చిన ఘనత రాష్ట్రానికి దక్కుతుంది. జీఎస్ డబ్ల్యుఎస్ ద్వారా 1,32,057 మందికి 221.48 కోట్లు, బ్యాంకు ద్వారా 12,615 మందికి 14.24 కోట్లు, ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా 1,646 మందికి 2.66 కోట్లు, ఇళ్లు దెబ్బ తిన్న 98,489 కుటుంబాలకు రూ. 203.72 కోట్లు, వాహనాలు దెబ్బతిన్న 41,853 కుటుంబాలకు రూ. 16.30 కోట్లు, 5,976 ఎంఎస్ఎంఇ, నమోదిత వాణిజ్య సంస్థలకు 18.36 కోట్లు చెల్లించామని విపత్తుల నిర్వహణ శాఖ వివరించింది. నివాస గృహాలలో పాడైపోయిన సామాగ్రి, ఎలక్ట్రికల్ వస్తువుల రిపేర్లను ఎటువంటి సర్వీస్ ఛార్జీలు లేకుండా ప్లంబర్లు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్పెంటర్లు ద్వారా ఉచితంగా పూర్తి చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు మానవతా దృక్పథంతో ఈ పనులను సైతం ప్రభుత్వమే చేపట్టాలని ఆదేశించారు. బీమా చేయబడిన వాహనాల నష్టాలు, ఆస్తులకు సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను పరిష్కరించేందుకు భీమా కంపెనీల వారితో సిఎం స్వయంగా సంప్రదింపులు జరిపి 98 శాతం బీమా క్లెయిమ్‌లు పూర్తి చేసేలా చర్యలు తీసేకున్నారు. సిఎం తన ఇంటిని సైతం వదిలిపెట్టి స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో బసచేసి సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ వచ్చారు. వరద ఉపశమన చర్యల కోసం మొత్తం రాష్ట్ర యంత్రాంగం, ప్రజాప్రతినిధులు మొహరించి బాధితులు ఇళ్లకు చేరిన తరువాతే వారంతా తమ ప్రాంతాలకు బయలు దేరారు. ఇంతటి సామూహిక ప్రతిస్పందన, సమిష్టి బాధ్యతకు ప్రభుత్వాధినేత తీసుకున్న చర్యలే కారణమన్నది జగమెరిగిన సత్యం. కాని కొందరు పని గట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. లెక్కలు అన్ని తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారు. నిజం నిప్పు లాంటిది. సత్యం నినదించుగాక.



రవి కుమార్ బొప్పన
సీనియర్ పాత్రికేయులు

# మసక బారుతున్న పాల బుగ్గల పసి బాల్యం




ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచు కోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచు కోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది..1989, నవంబరు 20న బాలల హక్కుల పై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20 న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాల కార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ - ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమిత మవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజ మాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగ జేస్తున్నది.28వ అధికర ణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణిం చాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాద కరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించా లని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠ శాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29 వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

రామ కిష్టయ్య సంగనభట్ల

# సముద్రస్నానం-సహాయం

దేవాలయాలను తీర్థాలను దర్శించి సేవించాలని చాలామందికి కోరికగా ఉంటుంది. ఈనాటికీ చాలామంది పుణ్యనదీస్నానం కొరకు మహామాఖం, కుంభమేళా వంటి ఉత్సవాలకు వేల సంఖ్యలో వస్తుంటారు. తీర్థస్నానం వల్ల మన పాపములు తొలగి మనస్సుకు శాంతి చేకూరుతుంది."కేవలం సముద్ర దర్శనమే మహా పుణ్యం." సాధారణ రోజులలో సముద్ర స్నానం చెయ్యరాదు. అది కేవలం అమావాస్య, పౌర్ణమి, గ్రహణాల వంటి రోజులలో మాత్రమే చెయ్యాలి. కాని రామేశ్వరం, తిరుప్పులని, వేదారణ్యం, ధనుష్కోటి వంటి క్షేత్రములలో సంవత్సరంలో ఎప్పుడైనా సముద్రస్నానం చేసి పుణ్యం ఆర్జించవచ్చు.ఒకసారి కంచి పరమాచార్య స్వామివారు తమిళనాడు మొత్తంగా విజయయాత్ర చేస్తున్నారు. ఆడి(ఆషాడం) అమావాస్య దగ్గర పడుతుండడంతో వేదారణ్యంలో సముద్ర స్నానం చెయ్యాలని ప్రణాళిక వేశారు. 'కారణం లేకుండా శ్రీరాముడు ఒక్కమాట కూడా మాట్లాడడు' అని ప్రతీతి. అలాగే సన్యాసులు కూడా అక్కరలేని విషయాలు మాట్లాడడం, నిష్ఫలమైన పనులు చెయ్యడం అన్నది వారి వద్ద ఉండదు.మహాస్వామివారు వేదారణ్యం చేరేదారిలో కొన్ని ఊళ్ళల్లో మకాం చేస్తూ యాత్ర సాగిస్తున్నారు. అలా ఒక ఊరిలో, ఆకలిగొన్న వ్యక్తి ఒకరు స్వామి దర్శనానికి వచ్చాడు. స్వామివారు మఠం మేనేజరును పిలిచి "అతనికి మంచి ఆహారం పెట్టి, ఒక పంచ,ఉత్తరీయం ఇమ్మ"ని ఆదేశించారు. మేనేజరు స్వామివారి ఆదేశాన్ని పాటించి "అతనికి మీరు చెప్పినవన్నీ ఇచ్చాము. పంపెయ్యమంటారా?" అని అడిగారు. స్వామివారు వెంటనే, "అతణ్ణి మఠ ప్రముఖునిగా చూసుకుంటూ, రాజభోగాలను కల్పించ"మని ఆదేశించారు. మేనేజరుకు ఏమీ అర్థం కాకపోయినా స్వామివారి ఆదేశాన్ని పాటిస్తూ అతణ్ణి యాత్రలో తమతోపాటు ఉండమన్నారు."అతనికి భోజనం ఇచ్చారా? బాగా చూసుకుంటున్నారా?" అని మహాస్వామివారు మేనేజరుతో ప్రతిరోజూ అడిగి తెలుసుకునేవారు. రోజులు గడుస్తున్నాయి. హఠాత్తుగా ఒకరోజు అతను మఠానికి తాగి వచ్చాడు. భగవంతుణ్ణి దూషించాడు. మఠ ఉద్యోగులను తిట్టాడు. ఆఖరికి కూడుగుడ్డ ఇచ్చిన పరమాచార్య స్వామిని కూడా తూలనాడాడు. మేనేజరుకు కోపం వచ్చి అతని ప్రవర్తనను మహాస్వామికి విన్నవించారు. "అతణ్ణి పంపేద్దాం పెరియవ" అని స్వామిని అర్థించారు.స్వామివారు ఏమీ కోప్పడక గట్టిగా నవ్వారు. "స్వామీ! అతణ్ణి పంపెయ్యనా?" అని మేనేజరు మరలా అడిగారు. కాని స్వామివారు అందుకు ఒప్పుకోలేదు.ఆరోజు ఆడి అమావాస్య. స్వామివారు వేదారణ్యంలో సముద్రస్నానం చేయడానికి వస్తున్నారని తెలిసి వేలమంది భక్తులు వచ్చారు. ఆడి అమావాస్య రోజు సముద్ర స్నానం పుణ్యప్రదం. అందునా 'నడయాడుం దైవం' పరమాచార్య స్వామితో కలిసి చెయ్యడం అత్యంత పుణ్యప్రదం. దాంతో తీరం అంతా లక్షలాదిమంది భక్తులతో నిండిపోయింది. భక్తితో ఎంతో మంది వృద్ధ మహిళలు కూడా తీరం వెంబడి నిలుచున్నారు. పరమాచార్య స్వామివారు సముద్రం దగ్గరకు వచ్చారు. అందరూ స్వామివారికి నమస్కరించగా స్వామివారు సముద్రంలోకి నడిచారు. స్వామివారిని అనుసరిస్తూ అక్కడున్న వృద్ధ మహిళలతో పాటు అందరూ లోపలి నడిచారు.అంతే ఒక్కసారిగా వచ్చిన ప్రచండమైన అలల తాకిడికి ఆ వృద్ధ మహిళలు కొంతమంది సముద్రంలోకి కొట్టుకునిపోయారు. అందరూ ఏం చెయ్యాలో పాలుపోక చేష్టలుడిగి నిలుచున్నారు. అంతటి భయంకరమైన అలలను కూడా లెక్క చెయ్యకుండా ఒక వ్యక్తి వెంటనే సముద్రంలోకి దూకి ఆ ఆడవారిని అందరినీ ఒడ్డుకు లాగి రక్షించాడు. ఆ వ్యక్తి మరెవరో కాదు. మఠంలో అందరిని ఇబ్బందులు పెడుతున్న ఆ తాగుబోతు!ఈ సంఘటనను చూడగానే మహాస్వామివారు మేనేజరు వంక తిరిగి ఒక చిన్న నవ్వు నవ్వారు. మేనేజరు పరుగున వచ్చి స్వామివారి పాదాలపై పడ్డాడు.సన్యాసులు భవిష్యత్తును దర్శించగల దీర్ఘదర్శులు. వారు చేసే ప్రతి క్రియలో కొన్ని వేల కారణాలు/నిజాలు ఉంటాయి. మనం వాటిని లోతుగా పరిశీలిస్తేనే వారి పూర్ణ అనుగ్రహాన్ని పొందగలము.



సేనాధిపత్యం రమేష్

# నిర్మాణమే కాదు.. నిర్వహణా ఆదర్శంగా ఉండాలి

- డిసెంబర్ 10 వరకు హమారా శౌచాలయ్ -హమారా సమ్మాన్ ప్రచార కార్యక్రమం.
- ప్రత్యేక సర్వే ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన.
- అన్ని గ్రామాలనూ ఓడీఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి.
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్.



**విజయవాడ, నవంబరు 19 (ఆంధ్రపత్రిక):** బాపూజీ కలలుగన్న పరిశుభ్ర భారతావని లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించిందని.. ఈ కార్యక్రమంతో పదేళ్ల కాలంలో స్వచ్ఛత, పరిశుభ్రతలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని.. మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సుల (సీఎస్‌సీ) నిర్మాణంతో పాటు నిర్వహణలోనూ ఆదర్శంగా నిలవాల్సిన అవసరముందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నీటి, పారిశుద్ధ్య మిషన్ (డీడబ్ల్యూఎస్ఎం) సమావేశంతో పాటు ప్రత్యేక కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎండీ బి.అనిల్ కుమార్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా తదితరులు పాల్గొన్నారు. మన మరుగుదొడ్లు-మన గౌరవం, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోండి-ఆనందంగా జీవించండి అంటూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. సమాజానికి విశేష సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడంతో పాటు లబ్ధిదారులకు వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా హమారా శౌచాలయ్:హమారా సమ్మాన్ ఇతివృత్తంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి డిసెంబర్ 10 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లకు సంబంధించి ట్రిపుల్ ఆర్ (రిపైర్, రిస్టోర్, రిఫైన్)పై దృష్టిసారించడం జరుగుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన వారితో పాటు బెస్ట్ టాయిలెట్స్‌కు డిసెంబర్ 10న అవార్డులను అందజేయనున్నట్లు వివరించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 5 నుంచి 9 వరకు నిర్వహించే సర్వే ఆధారంగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ అభియాన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో 2014-19లో 100 శాతం బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని.. ఇప్పుడు ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఓడీఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా విశేష కృషి జరుగుతోందని.. ఓడీఎఫ్ స్థాయిని నిలబెట్టుకోవడంతో పాటు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ లక్ష్యాల సాధనతో ఓడీఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంపై దృష్టిసారిస్తున్నట్లు వివరించారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. సమష్టి కృషితో నిబద్ధతతో పనిచేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలుంటాయని పట్టాభిరామ్ పేర్కొన్నారు.

**వినూత్న ఆలోచనలతో స్వచ్ఛ భారత్ అమలు: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనిల్ కుమార్ రెడ్డి**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వినూత్న ఆలోచనలతో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం అమలుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు, నిర్వహణ లక్ష్యాల సాధనకు సరైనకార్యాచరణతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో పాటు విద్యా సంస్థల మరుగుదొడ్లపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

**మానవ హక్కులతో ముడిపడిన అంశం: ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా**

మరుగుదొడ్ల సౌకర్యం అనేది మానవ హక్కులతో ముడిపడిన అంశమని.. మంగళవారం ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమైన డిసెంబర్ 10వరకు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. లబ్ధిదారులను గుర్తించి వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వనున్నట్లు తెలిపారు.

## స్మార్ట్‌సిటీగా విజయవాడ నగరాన్ని నిర్మిద్దాం




**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** సమిష్టి భాగస్వామ్యంతో విజయవాడను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర ఇతర అధికారులతో కలిసి మంగళవారం పట్టణాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో నగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వ ఆరు నెలల పాలనలో విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రధాన ప్రాంతాలు, శివారు, కొండ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడను స్మార్ట్ సిటీగా తయారు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించడం తోపాటు రోడ్లు, రైల్వే బ్రిడ్జిలు,శానిటేషన్, స్మార్ట్ టాయిలెట్లు ,స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ల ఏర్పాటుతో పాటు ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ వంటి పలు సుందరీ కరణ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి బాధ్యతగా బకాయి దారులంతా సహకరించాలని కమిషనర్ తెలియజేశారు. బకాయి దారుల నుంచి రావాల్సిన మొండి బకాయిలను వసూలు చేయాలని సంబంధిత విభాగం అధికారులను కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. పన్నుదారులంతా క్రమం తప్పకుండా తమకు చెందిన ఆస్తి పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలన్నారు.

## ఆంధ్రరత్న భవన్‌లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**విజయవాడ,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొలనుకొండ శివాజీ, నరహరశెట్టి నరసింహరావు, అబ్దుల్ అన్సారీ, బేగ్, ప్రమీల గాంధీ, పీటర్ జోసెఫ్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వైద్యం కోసం పలువురికి భారత మహిళా మండలి ఆర్ధికసాయం




**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** వైద్యం కోసం పలువురికి భారత మహిళామండలి ప్రాజెక్ట్ కమిటీ ఛైర్‌పర్సన్ తాడువాయి సావిత్రి ఆర్ధికసాయం అందచేసారు. ఈ సందర్భంగా తాడువాయి సావిత్రి మాట్లాడుతు మంగళవారం భారతమహిళామండలి కార్యాలయంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వారి వైద్య ఖర్చుల నిమిత్త ఆర్ధికసాయం అందచేసినట్లు చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదప్రజలకు అవసరమైన సహాయ సహకారాలను తమ ప్రాజెక్ట్ కమిటీ తరుపున అందచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రమీలా రాణి, సువర్ణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ నెట్‌వర్క్ అనుభూతిని మెరుగుపరచిన 'వి'

**గుంటూరు,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 20కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీ యంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వి ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంత పురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 పైగా సైట్లలో సమర్ధమంతమైన 900 ఎంహెచ్జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వి విని యోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జన సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్‌వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారు. దీనితో పాటు వి గిగానెట్ నెట్‌వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్‌ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా 5,000 పైగా సైట్లలో 2500 ఎంహెచ్జెడ్ బ్యాండ్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా బి తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్జెడ్ నుంచి 20 ఎంహెచ్జెడ్‌కి పెంచుకుంది.

## బల్లికురవ మండలంలో 16 మద్యం బాటిల్ స్వాధీనం




**బల్లికురవ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** బల్లికురవ మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో అక్రమంగా మద్యం బాటిల్ అమ్ముతున్నారని సమాచారం. ఈ విషయం తెలుసుకున్న బల్లికురవ ఎస్సై జీవి చౌదరి మంగళవారం గ్రామంలో దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న ధర్మవరపు శ్రీను అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అనంతరం అతని వద్ద 16 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చౌదరి హెచ్చరించారు.

## భారతీయ తల్లిదండ్రులలో 60% మంది తమ పిల్లలకు కాల్షియం కోసం పాలు ఇస్తారు

**- గోద్రెజ్ జెర్సీ యొక్క మిల్క్ రిపోర్ట్**

**విజయవాడ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** బిడ్డకు పాలు ఇవ్వడంలో హేతుబద్ధతను అర్థం చేసుకోవడానికి భారతీయ తల్లిదండ్రుల నడుమ గోద్రెజ్ జెర్సీ ఒక సర్వే నిర్వహించింది. కొంత శక్తిని అందించటంతో పాటు ఫిట్‌నెస్, బరువు నిర్వహణ అవసరాలను పాలు తీరుస్తాయని,భోజన ప్రత్యామ్నాయంగా కొందరు వెల్లడించగా హైదరాబాద్‌కు చెందిన 66 శాతం, దేశవ్యాప్తంగా 60 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలకు కాల్షియం అందించటం కోసం పాలు ఇస్తున్నామని చెప్పారు.

ఢిల్లీ, లక్నో, ముంబై, పూణే, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాలలో 'బాటమ్స్ అప్.. ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!' అనే శీర్షికతో నిర్వహించబడిన ఈ అధ్యయనం, వినియోగదారుల ప్రాధాన్యతలు, పరిశ్రమల పోకడలపై విలువైన పరిజ్ఞానం అందిస్తుంది.

## సుజనా చౌదరిని కలసిన సామినేని ఉదయభాను



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన సీనియర్ నాయకులు జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ని మర్యాద పూర్వకంగా కలిశారు. తాడిగడపలోని సుజనా చౌదరి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇటీవల జనసేనలో చేరిన నేతలతో ఉదయభాను సుజన చౌదరిను కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమికి అండగా నిలబడిన జనసేన నేతలకి సుజనా చౌదరి శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఆంధ్రజోన్ కన్వీనర్ బాడిత శంకర్, కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహదేవు అప్పాజీ రావు, జనసేన నాయకులు అత్తులూరి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల ఆర్ధికాభివృద్ధికి మరింత కృషి

**కృష్ణా మిల్క్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో**



**తిరువూరు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** తిరువూరు మండలంలోని లక్ష్మీపురం పాలకేంద్రం ఆవరణలో మంగళవారం జిల్లా పాలవర్గ సభ్యులు బొట్టు రామచంద్ర రావు, నెక్కళ్లపు వాణిశ్రీ, ట్రస్ట్ సభ్యులు పల్నాటి సత్యనారాయణ, ముక్కమల విజయ లక్ష్మి మేనేజర్ టి.సాంబశివమూర్తి పరిసర ప్రాంత సంఘ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్, మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటును అందించాలనే కృత నిశ్చయంతో సమితి పాల సేకరణ ధరను లీటరుకు 10% వెన్న గల పాలకు కేజీ ఫ్యాట్‌కు రూ.20/-రేటును పెంచి, కేజీ ఫ్యాట్‌కు రూ.820 /-గా, మరియు ఆవు పాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 పెంచి రూ.285గా నిర్ణయించి 01.12.2024 నుండి ఈ ధరలను అమలు పరుచుటకు పాలక వర్గము ఏకగ్రీవంగా నిర్ణయము తీసుకుందని తెలియజేసారు. ఈ పెంచిన పాలసేకరణ ధర మరియు బోనస్‌తో కలిపి సమితి పాడి రైతులకు కేజీ ఫ్యాట్‌కు రూ.902/-ను కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించబోతుందని, ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధర అని ఈ సందర్భముగా తెలియజేసారు. సమితి ఇటీవల వరద విపత్తు కారణంగా తీవ్రంగా నష్టపోయిన పాడి రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈ సాహసోపేత నిర్ణయము తీసుకోవటం జరిగిందని తెలిపారు. సమితి పాడి రైతులకు 2024-25 ఆర్ధిక సంవత్సరమునకు గాను రెండవ విడత బోనస్ (ఆగష్టు -24 నుండి నవంబర్-24 వరకు) 10% క్రింద సుమారు 12 కోట్ల రూపాయలను పాడి రైతులకు డిసెంబర్ నెలలో చెల్లిస్తామని ప్రకటించారు. కృష్ణా మిల్క్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాడి రైతుల ఆర్ధికాభివృద్దికి మరింత కృషి చేస్తుందని తెలిపారు. 2024 -25 ఆర్ధిక సంవత్సరంలో 1300 కోట్లు టర్నోవర్ లక్ష్యముగా సమితి ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె రంగారావు, సూరయ్య, వెంకటేశ్వరావు, సుశీల, శ్రీనివాసరావు, వెంకటరామిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్వామికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం



**ఎ.కొండూరు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** ఇబ్రహీంపట్నం..జగదల్పూర్ జాతీయ రహదారిపై ఇటీవల లక్ష్మీపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన పోలిశెట్టిపాడు నివాసి స్వామి అతని ఇద్దరి పిల్లలవైద్య ఖర్చుల నిమిత్తం హోప్ ఆర్గనైజేషన్,కంభంపాడు వారు స్వామి కుటుంబానికి 24 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో మంగళవారం అందజేశారు. ఇందుకుగాను విరాళాలు అందించిన దాతలందరికీ హోప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దాసరిఫణీంద్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.రాజ శేఖర్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షు లు కోలేటి. లక్ష్మణరావు,ఫౌండర్ బి.విశ్వభారతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె.పవిత్ర కుమార్, ఎస్.రాజేష్, సి.ఆర్.పి.నాగపండు, పాపారావు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చెరువులు ఏటిగట్లు తదితర పనులపై సమీక్ష

**సమీక్షలో పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ.**



**కానూరు (బందరు మండలం) నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** కానూరు గ్రామ సచివాలయం నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం గ్రామ సభ నిర్వహించారు. సదరు గ్రామ సభలో భవిష్యత్తులో చేయవలసిన మహాత్మా గాంధి ఉపాధి హామీ పనులైన చెరువులు, పంటబొదులు,ఏటి కట్టలు, ప్లాంటేషన్ మొదలగు పనులు గురించి నిర్ణయిం చి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్క ఏడుకొండలు, పీతా రాము, మోపిదేవి కృష్ణ మూర్తి, గోపు వెంకటరమణ బోలిశెట్టి నాని,వీరా చిన్న, ఈవని వెంకన్న, వి.ఆర్.ఓ.గోవిందరాజులు, పంచాయితీ సెక్రటరీ వేంకటేశ్వర రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభికి పలువురి అభినందన



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన కొమ్మారెడ్డి పట్టాభిని తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్ళే నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ గుండాల హరిబాబు, ఎమ్మెల్యే, ఎంపీ లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తల్ల ప్రసాద్ సుబ్బారావు కలసి అభినందించారు. పట్టాభిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ



**ఆగిరిపల్లి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కి కృషి సల్పాలన్న ఉద్దేశంతోనే ఉత్తమ నాయకత్వ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ జోన్-2 రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి అన్నారు. మండలంలోని తోటపల్లిలో గల హీల్ పారడైజ్ ఆవరణలో సోమవారం నుండి ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ పద్దతిలో నిర్వహించబడుచున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో 24గంటల వైద్యుల అందుబాటులో శిక్షణ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి.శ్యామ్ సుందర్ ప్రారంభించగా రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, సీమాట్ డైరెక్టర్ డి.మస్తానయ్య పర్యవేక్షణలో సుమారు 250 మంది గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశీలకురాలు సి.హెచ్. శ్రీలత, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్యామ్ తదితరులు మాస్టర్ ట్రైనీలుగా నియమించబడ్డారు.

## ఆలిండియా విశ్వవిద్యాలయ యోగ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక):** స్థానిక పి.బి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల పురుషుల, స్త్రీల యోగ పోటీలలో కేబీఎన్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎస్‌కేపి విహై స్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణ రావు తెలిపారు. డిసెంబర్ 24న భువనేశ్వర్ (ఒరిస్సా)లో జరిగే అఖిలభారత అంతా విశ్వవిద్యాలయ యోగ పోటీలకు ఎంపికైనట్లు, ఇది తమ కళాశాలకు ఎంతో గర్వకా రణం అని నారాయణరావు తెలియజేశారు. ఎంపికైన వారిలో పురుషుల జట్టులో వైకెఎస్‌డి గౌరీనాథ్ (థర్డ్ ఇయర్ బి ఒకేషనల్), ఎం.రాకేష్ (ఫస్ట్ బీఎస్సీ ఎలక్ట్రానిక్స్), బాలికల జట్టులో ఎండి తెహరాన్ (సెకండ్ బీఎస్సీ బయో టెక్నాలజీ), ఎస్ కె సమీర్ (సెకండ్ బీఎస్సీ బయోటెక్నాలజీ.) ఉన్నట్లు తెలిపారు. వీరు డిసెంబర్లో 24వ తారీఖు నుంచి భువనేశ్వర్‌లో జరిగే అఖిలభారత విశ్వవిద్యాలయాల యోగ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. వీరిని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావుని, విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ తదితర అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కిడ్నీ వ్యాధి బాధితుడికి, సీఎం సహాయనిధి నుంచి నిధులు



**బంటుమిల్లి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలోని గొల్ల నాగరాజు కుమారుడు గొల్ల దినేష్ (11 సంవత్సరములు) కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ విజయవాడ స్వర ఆసుపత్రిలో చికిత్స చేయించుకుండటంతో ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి రూ.1,89,264/-లు ఎల్ఓసి రూపంలో శాసన సభ్యులు వారు మంజూరు చేయించి వారికి ఇవ్వడం జరిగింది. ఎల్ఓసి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య చికిత్స నిమిత్తం శాసన సభ్యుల వారు ఎల్ఓసి మంజూరు చేయించడంతో నాగరాజు కుటుంబ సభ్యులు మరియు సాతులూరు గ్రామస్తులు హర్షాతిరేకములు వ్యక్తం చేసారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కుమారి



**బల్లికురవ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. వరి పొలాలను పరిశీలించి ఆకుచుట్టు పురుగు గమనించి కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయధికారి కుమారి మాట్లాడుతూ.. రబీ ఈ పంట మొదలు పెడుతున్నామని, అక్టోబర్ నుండి పంటలు సాగు చేసిన రైతులు ఈ పంటలో నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే వరి, మొక్కజొన్న, శనగ మినుము వేసిన రైతులు పంటల భీమా చేయించు కోవాలన్నారు. బ్యాంక్‌లోన్ తీసుకొనే రైతులు బ్యాంక్ లోనే ప్రీమియం కట్టుకోవచ్చని, లేదంటే కామన్ సర్వీస్ సెంటర్స్‌లో (మీసేవా కేంద్రాలలో) ప్రీమియం కట్టుకోవాలన్నారు. బాపట్ల జిల్లాకు టాటా జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ నోడల్ ఏజెన్సీ గా ఉందని తెలిపారు. వరికి ఎకరాకు రూ.126/-, మొక్కజొన్నకి రూ.105/- ప్రీమియం కట్టాలన్నారు. ఖరీఫ్‌లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకొవచ్చన్నారు. గ్రేడ్ ఏకి క్వింటాలుకు రూ.2320/- అనీ, సాధారణ రకాలుకు క్వింటాలుకు రూ.2300/- అనీ తెలిపారు. గోనె సంచులు, హమాలీ చార్జీలు, మిల్లు వరకు రవాణా చార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. వరి ధాన్యాన్ని మట్టి పెళ్ళలు, చెత్త చెదారం లేకుండా శుభ్రంగా చేసు కోవాలి, తేమ శాతం 17% ఉండేటట్లు ఆరబెట్టు కోవాలన్నారు. మన మండలంలో ముక్తేశ్వరం, అంబడిపూడి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కురిచేడు నందు నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**కురిచేడు,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** శాఖా గ్రంథాలయం కురిచేడు నందు నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగముగా తేది 19/11/2024న ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరా, ప్రమీల (మహిళా పోలీస్) అనూష మరియు పాఠకులు పాల్గొనడం జరిగింది. తదుపరి స్థానిక గర్ల్స్ హై స్కూల్ నందు వ్యాసరచన, డ్రాయింగ్, మరియు వివిధ రకముల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20/11/2024న జరిగే ముగింపు వేడుకల నందు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కురిచేడు గ్రంథ పాలకులు సుమతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఇందిరమ్మకు ఘన నివాళులు అర్పించిన

# ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ

**మైలవరం, నవంబర్ 19: (ఆంధ్రపత్రిక):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళవారం కొండపల్లిలోని రైల్వే స్టేషన్ సెంటర్లో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆద్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కోసం, దేశం కోసమే ప్రాణాలు అర్పించిన నేత ఇందిరమ్మ అని కొనియాడారు.
నాటి ప్రతిపక్ష నేత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయిచే "అపర దుర్గాదేవి" గా పార్లమెంట్ లో కీర్తించబడిన స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ" అని బొర్ర కిరణ్ కొనియాడారు.
భారత తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధి
దేశ సమైక్యతకు ప్రాణత్యాగం చేసిన ధీర వనిత అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ అన్నారు.
గరీబీ హటావో నినాదంతో, బ్యాంకు లను జాతీయం చేసి పేదలకు అండగా నిలిచిన ఇందిరమ్మ సేవ లను ఎవరూ మరువలేరని అన్నారు.ఇందిరమ్మ పాలనలో సంక్షేమానికి 20 సూత్రాలు అమలుచేసి సంస్క రణలకు నాంది పలికారన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.



దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం ఏదయినా వుంది అంటే,ఇందిరమ్మ కుటుంబమే అని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ అన్నారు. ఇందిరమ్మ మరియు ఆమె కుమారుడు రాజీవ్ దేశం కోసమే ప్రాణాలు అర్పించారని అన్నారు.దేశం కోసం ఒకే కుటుంబం లో ఇద్దరు ప్రాణాలు అర్పించారని అన్నారు. దేశ ప్రధాని పదవీ అవకాశం రెండు సార్లు వచ్చినా కూడా సోనియా మరియు రాహుల్ ఆ పదవి వద్దని మన్మోహన్ సింగ్ కు అవకాశం ఇచ్చిన గొప్ప కుటుంబం ఇందిరమ్మ కుటుంబం అని అన్నారు.
ఈ రోజు అధికారం లో వున్న బీజేపీ ప్రధాని మోడీ పదవే ముఖ్యంగా ఉన్నారే తప్పా దేశం కోసం ఏమి చేసారో,మన దేశం కోసం ఏనాడైనా జైలులో వున్నారా,ఏనాడైనా అరెస్ట్ అయ్యారా,ఏమి త్యాగాలు చేసారో ప్రజలకు చెప్పాలిసిన అవసరం ఉందని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మరియు అమిత్ షా లకు పదవి కాంక్షే తప్ప దేశం కోసం మరియు ప్రజలపై ఏ విధమైన ప్రేమ లేదని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ , జి కొండూరు మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి హరికృష్ణ,అక్కల ప్రసాద్,ఉస్మాన్ ఖాన్, మాజీ మెంబర్లు రాగాల రాము,పిల్లలమర్రి కుమార్,పార్టీ పెద్దలు గద్దె జనార్ధనరావు,పోతురాజు థామస్ పాల్, వై కోటేశ్వరరావు మరియు యం లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై ప్రయాణం జర భద్రం

## ట్రాఫిక్ చక్రబంధంలో రామచంద్రాపురం

**ఎ.కొండూరు నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ఇబ్రహీంపట్నం-జగదల్పూర్ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా సుమారు కిలోమీటర్ పొడవునా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత ఏడేళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనులు చేపట్టవలసి ఉండగా, రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ నివాసితులు కొందరు కోర్టును ఆశ్రయించటంతో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. అప్పట్లోనే సుమారు 70 గృహాలకు నష్టపరిహారం చెల్లించి రెవిన్యూ, నేషనల్ హైవే అధికారులు, పోలీసుల సమక్షంలో తొలగించగా, పరిహారం చెల్లించకపోవడంతో గృహ బాధితులు కోర్టును ఆశ్రయించడంతో విస్తరణ పనులు నిలిచిపోయాయి. అప్పటినుండి నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టక పోవడంతో రోడ్డంతా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, రాకపోక వాహనదారులకు, ప్రయాణీకులకు, ద్విచక్ర వాహన చోదకులకు ప్రాణ సంకటంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డంతా పూర్తిగా ధ్వంసం అయిపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాత్రిపూట వాహన చోదకులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గ్రామానికి కిలోమీటర్ సమీపంలో టోల్ ప్లాజా ఉన్నప్పటికీ, హైవే అథారిటీ అధికారులు ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టకుండా, రాకపోక వాహనదారుల దగ్గర ముక్కు పిండి టోల్గేట్ రుసుము వసూలు చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారని వాహన యజమానులు తెలిపి వాపోతున్నారు. రోడ్డు కిలోమీటర్ వరకు గుంతల మయంగా ఉండటంతో రాకపోక వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడి



గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుందని, దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, ప్రయాణీకుల కష్టాలను గట్టెక్కించాలని మండల ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆకట్టుకున్న రంగవల్లులు



**కలిదిండి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం స్థానికకలిదిండి మండలంలో అందమైన రంగులతో దిద్దిన రంగవల్లులు ఎంతో ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందా అంటూ శోభ సంతరించుకుంది.కలిదిండి గ్రంథాలయ శాఖ 57వ వార్షికోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం గ్రంధాలయ శాఖ ఆవరణలో విద్యార్థులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శశి కాన్వెంట్, వివేకానంద కాన్వెంట్, కలిదిండి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని అందమైన రంగవల్లులు వేశారు. కలిదిండి సొసైటీ మాజీ చైర్ పర్సన్ వూర కళ్యాణి, కలిదిండి వనిత గోల్డ్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు నీలి మాధవి న్యాయ నిర్ణయతులుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలుకు ముగింపు రోజు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్క జగన్మోహన్రావు, గ్రంథాలయ సిబ్బంది పురుషోత్తం, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి మొదటి వార్షికోత్సవం సందర్భంగా

## భారీ అఖండ అన్న సమారాధన



**కలిదిండి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** కలిదిండి మండలం కలిదిండి పంచాయితీ పరిధిలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారి లో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి మొదటి వార్షికోత్సవ పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ ప్రముఖులుఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం కార్యక్రమం జరిగింది. చుట్టు



పక్కల ప్రాంతాల నుంచి నాలుగు వేల మందిభక్తులుఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చిన్నారుల చేత ఏర్పాటు చేసిన మురళి కోలాటం ఎంతో ఆకట్టుకుంది. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వికాసంతోనే అభివృద్ధి

**- డొక్కా మాణిక్య వరప్రసాద్**

**కలిదిండి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :**ఆంధ్రప్రదేశ్ లో సాంస్కృతిక వికాసాన్ని పెంపొందించాలని తెలుగు సాహిత్యం, సంగీతం ఆనందాలను పంచుకోవడం ద్వారానే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించగలమని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ రాత్రి గుంటూరులోని అన్నదాన సమాజంలో నవ్యాంధ్ర చైతన్య సదస్సు తోపాటు ఘంటశాల సంగీత విభావరికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అన్నదాన సమాజం సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చెందటం హర్షనీయమన్నారు. అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును మరియు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ త్వరత గతిన పురోగమిస్తుందన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ గత ప్రభుత్వం మూడు ముక్కల ఆటతో అమరావతిని విధ్వంసం చేసిందన్నారు. అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అట్టడుగు స్థాయిలో ఉందని, ప్రభుత్వ యూనివర్సిటీలన్నీ పతనావస్థకు చేరుకున్నాయని వివరించారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని ,ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రజలు జాగృతులై వివిధ రంగాలల్లో జరుగుతున్న అవినీతిపై ప్రశ్నించాలన్నారు. ఘంటసాల మహనీయులు వేలాది పాటలతో తెలుగు ప్రజలను ఆలోచింప చేశారని అమరజీవి పొట్టి శ్రీరాములు మరణం సందర్భంగా వారి అంతిమ



యాత్రలో పాల్గొని చెన్నైలో తెలుగు ప్రజలను చైతన్యవంతులు చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు వేశారని గుర్తు చేశారు. ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో ఘంటసాల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఘంటసాల మ్యూజియం ను నిర్మించాలని కృష్ణానది ఇరువైపుల ట్యాంక్ బండ్ నిర్మించి, తెలుగుజాతి మహనీయులతో విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఘంటసాల సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో భారత సాంస్కృతిక వేదిక, ఎన్టీఆర్ స్వరలాపన ,గుంటూరు కళా సంస్థల సహకారంతో పదిమంది ప్రముఖ గాయకులు ఘంటసాల పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమాజ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆహ్వాన సంఘ కన్వీనర్ మిరియాల ప్రసాద్ రావు, బి. బాలస్వామి తదితరులు ప్రసంగించారు.

## మరుగుదొడ్లు వాడుదాం! పరిసరాలు పరిరక్షిద్దాం!





**మచిలీపట్నం(చిన్నాపురం) నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** పారిశుధ్యం ద్వారా గౌరవం ఆరోగ్యాన్ని పొందడానికి అవకాశం కలుగుతుందని, పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బందరు మండలం చిన్నాపురంలో ఎంపీపీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మరుగుదొడ్లకు రంగులు వేయడం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీ కలెక్టర్ ప్రారంభించారు. "మరుగు దోడ్లు వాడదాం-పరిసరాలు పరిరక్షిద్దాం", ఆరోగ్యాన్ని రక్షించుకుందాం" అంటూ విద్యార్థులు నినాదాలతో గ్రామంలో ర్యాలీగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తగినంత పారిశుధ్యం లేకపోవడం వల్ల బిలియన్ల మంది ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తేవడానికి ప్రపంచ టాయిలెట్ దినోత్సవం దోహదం చేస్తుందని, సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే టాయిలెట్ సౌకర్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి 2013 నుండి ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం ప్రతి ఏటా జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం థీమ్ "టాయిలెట్స్ ఏ ప్లేస్ ఫర్ పీస్" అన్నారు. జిల్లాలో మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10 వరకు అనేక కార్యక్రమాలతో చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు పత్రాలు అందించడం, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులు తదితర ప్రభుత్వ సంస్థల్లో టాయిలెట్స్ వాటికి వాటర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవడం, టాయిలెట్స్ ఉత్తమ నిర్వహణకు బెస్ట్ టాయిలెట్స్ గుర్తించి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.స్వచ్ఛభారత్ మిషన్ మరియు స్వచ్ఛ ఆంధ్ర పారిశుధ్యం మెరుగుపరచడానికి బహిరంగ మలవిసర్జన నిర్మూలించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గోపాలరావు లతో పాటు అధికారులు జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ పురుషోత్తం, డి ఈ నటరాజ్, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, ఎంఈఓ దుర్గాప్రసాద్, తాసిల్దారు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అవగాహన

**బల్లికురవ నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన బల్లికురవ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం బల్లికురవ ఎస్సై జీవి చౌదరి పదవ తరగతి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చౌదరి మాట్లాడుతూ.. డ్రగ్స్ మహిళలపై జరిగే అఘాయిత్యాలు ఫోక్సో చట్టం, గుడ్ టచ్-బాడ్ టచ్, సైబర్ క్రైమ్, రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు ఎస్ఐ జీవి చౌదరి అవగాహన తెలిపారు.



## రామచంద్రరావును పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేదవ్యాస్

**పెడన, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** బందరు మండలం పెదపట్నం గొల్లగూడెం గ్రామానికి చెందిన మాగంటి రామచందర్రావు తీవ్ర అస్వస్థకు గురై బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తనకు అత్యంత సన్నిహితుడైన రామచంద్రరావును పరామర్శిస్తున్న మాజీ శాసన సభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



## ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మైలవరం, నవంబర్ 19: (ఆంధ్రపత్రిక):** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ107వ జయంతి సందర్భంగా మంగళవారం మైలవరం బోసుబొమ్మ సెంటర్ లో ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ గరిబి హటావో, బ్యాంకులు జాతీయకరణ లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్నారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం రామకృష్ణ, బ్లాక్ 1 అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, మసనం సుధాకర్, శీలం వెంకటరెడ్డి, పిట్టల నాగేశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉయ్యూరు గ్రంథాలయంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

**ఉయ్యూరు, నవంబర్ 19: (ఆంధ్రపత్రిక):** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం నాడు భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉయ్యూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి గారు, సరసభారతి కార్యదర్శి మాదిరాజు శివలక్ష్మి, సంఘ సేవకురాలు ఆర్ వీర కుమారి ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకొని మంచి విద్యావంతులుగా ఎదగాలని సూచించినారు. శివలక్ష్మి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన కృషి ఫలితంగా గ్రంథాలయాలు నేటికీ ఆధునిక దేవాలయాలుగా భాసిల్లుతున్నాయని కొనియాడారు. అనంతరం మహిళలకు మరియు విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయం ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలు

**మైలవరం, నవంబర్ 19: (ఆంధ్రపత్రిక):** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు మైలవరం శాఖా గ్రంథాలయంలో మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అంతకుముందు భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇంది రా గాంధీ 107వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యాలయం వద్ద మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ రంగవల్లి పోటీల్లో దాదాపు 65 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో బహుమతులు ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయ సుధా మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో ధనమ్మ మృతి

**ఎ.కొండూరు నవంబర్19 (ఆంధ్రపత్రిక)** ఎ.కొండూరు మండలం చైతన్య నగర్ తండా గ్రామానికి చెందిన మాళా వతు ధనమ్మ (60) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలు ధనమ్మకు ఇద్దరు సంతానం ఉండగా భర్త గతంలో కిడ్నీ వ్యాధితో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతదేహాన్ని సిపిఎం పార్టీ నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు,పానెం ఆనందరావు, కుమార్ నాయక్, సర్పంచ్ భూక్యా ఝాన్సీ నాగరాజు, ఉప సర్పంచ్ మాళావతు కృష్ణ ప్రసాద్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలు కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా అందించిన రూ. 10,వేలను సర్పంచ్ భూక్యా ఝాన్సీ నాగరాజు అందజేశారు. ధనమ్మ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.



## పెడనలో జాబ్ మేళా.. ఏడుగురికి ఉద్యోగాలు..

**పెడన, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** పెడన లో స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కు సుమారు 34 మంది హాజరు అయ్యారు. సదరు జాబ్ మేళా కు 3 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహించి 7 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సాయిదా అయాన్ గారు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది రాజేష్, బాబు వంగ పాల్గొన్నారు.పై విషయం సమాచారం నిమిత్తము మీ దృష్టికి బాబు వంగ పెడన.



## జర్నలిస్ట్టల అభివృద్ధి అభ్యున్నతికి కృషి

**గుంటూరు : నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) ;** జర్నలిస్టుల అభివృద్ధి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టిన తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయ ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల అభివృద్ధి అభ్యున్నతి సంక్షేమమే ధ్యేయంగా జర్నలిస్టుల సమస్యల పై ప్రతినిత్యం పోరాడుతూ సమస్యల పరిష్కారంతోపాటు జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని ఉమ్మడి అన్నారు. అదేవిధంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా నూతన కమిటీకి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల యొక్క అభివృద్ధి అభ్యున్నతికి కృషి చేస్తానని అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులుపలు సమస్యలను క్రిస్టినా దృష్టికి తీసుకువెళ్లారు వీటిపై ఆమె సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఆదివారం ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి జిల్లా పరిషత్ కార్యాలయం కేటాయించిన సందర్భంగా జిల్లా కమిటీ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## సీఎం యాప్ ద్వారా సిసిఐ వారు
# ప్రతి పంటను కొనుగోలు చేస్తారు
### ఏడిఏ మస్తానమ్మ




**నాదెండ్ల నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం సీసీఐ వారు ప్రతిపంటను సీఎం యాప్ ద్వారా కొనుగోలు చేస్తారని పి.మస్తానమ్మ అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్లలో మంగళవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మస్తానమ్మ మాట్లాడుతూ ఎప్పటికీ ఈ పంట నమోదు చేసుకున్న రైతులు తమ దగ్గరలోనే రైతు సేవా కేంద్రం ద్వారా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, నకల్ తీసుకొని వెళ్లి తమ పేరును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ విధంగా నమోదు చేయించుకున్న రైతులకు సిసిఐ వారు కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేస్తారన్నారు. కనీస మద్దతు ధర ప్రభుత్వం కింటాకు7,521/- నిర్ణయించడం జరిగిందన్నారు. ఎనిమిది శాతంగా నిర్ణయించబడిందన్నారు. 12 శాతం వరకు తేమ ఉన్న కొనుగోలు చేస్తారన్నారు. మార్కెటింగ్ సూపర్వైజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వాడుకలో ఉన్న బ్యాంకు వివరాలను ఆధార్ అనుసంధానం చేసిన వివరాలను తెలియజేయాలన్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 మాత్రమే ఉండాలి అన్నారు. రైతులు తమ పత్తిని లూజు పద్ధతిలో తీసుకురావాలని అన్నారు. పత్తిని ప్లాస్టిక్ సంచల్లో నింపుకొని తీసుకొచ్చిన ఎడల అటువంటి పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరు అన్నారు. పశువైద్య అధికారి సాంబశివారెడ్డి మాట్లాడుతూ బహువార్షిక పశుగ్రాసాలను పెంచుకొనుటకు పది నుంచి 20 షెడ్ల వరకు నూరు శాతం రాయితీపై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అలాగే రెండు హెచ్పి షాప్ కట్టర్ 40% రాయితీపై ఎస్సీ, ఎస్టీలకు కలవన్నారు. మరిన్ని వివరాలు కోసం రైతులు పశువైద్యాధికారులను సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జీవన్ నాయక్, వి ఏ ఏ అనుపమ, వీహెచ్ఏ వైదవతి, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**సత్తెనపల్లి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** సత్తనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి చుక్క చంద్రపాల్ హాజరయ్యారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న గాంధీ బొమ్మల సెంటర్, నాగన్న కుంట సెంటర్ ,వడ్డవల్లిలో, సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని, భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,పక్కా ఇళ్ళు నిర్మించి,భూమి లేని నిరుపేదలకు భూములు పంచి, నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయారన్నారు. పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఇందిరా గాంధీ ఎంతగానో కృషి చేశారని, రాజకీయంలో ఎత్తులకు పై ఎత్తులు వేయగల నేర్పరి ఇందిరా గాంధీ అని,గరీబీ హటావో (పేదరికాన్ని పారద్రోలండీ )అనే నినాదంతో తన ప్రచారాన్ని నిర్వహించారన్నారు. 43 రోజులపాటు దేశమంతా పర్యటించి, 36వేల మైళ్ళ పర్యటనలో 300 సభలను నిర్వహించి, కొన్ని లక్షల మంది ప్రజలను కలుసుకున్నారన్నారు. ఆమెను చూసిన ప్రజల కళ్ళు ఆనందంతో మెరిసాయని,వారందరి దృష్టిలో ఆమె ప్రజల కోసం పోరాడే ఒక గొప్ప యోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య , సీనియర్ నాయకులు చాంద్ భాషా, సేవాదళ్ సిద్దల మోహన్ రావు , బీసీ సెల్ ఎం శంకర్ , జెట్టి శేఖర్ , కాంగ్రెస్ నాయకులు కోటపాడి సాంబశివరావు , ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు కోట ఆనంద్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## నిద్ర లేవగానే కనిపించే
# దైవాళ్ళు తల్లిదండ్రులు
### సత్యనారాయణ



**నాదెండ్ల నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రతిరోజు మనం నిద్రలేవగానే కనిపించే దేవుళ్ళు తల్లిదండ్రులని వారికి పాదాభివందనం చేసి నమస్కరించాలని, గురువులను గౌరవించాలని మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాతులూరు సెక్టార్ సూపర్వైజర్ కే. పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె. పద్మ మాట్లాడుతూ కిశోర బాలుకలకు గుడ్ టచ్, బ్యాట్ టచ్ గురించి మరియు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలు టీనేజ్లో వచ్చే ఆలోచనలను ఎలా అధికమించాలని, ఈ వయసులో ఆకర్షణకు లోన్ అవకుండా ప్రేమ పేరుతో అబ్బాయిలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మకూడదన్నారు. తల్లి బిడ్డకు జన్మనివ్వడం కోసం పడే పురిటి నొప్పులు పడే కష్టం గురించి జన్మనిచ్చిన తర్వాత బిడ్డను పెంచి పెద్ద చేసి మంచి భవిష్యత్తును అందించుటకు తల్లిదండ్రుల పడే కష్టాల గురించి కిషోర్ బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. తల్లిదండ్రుల ప్రేమ కంటే ఈరోజు ప్రపంచంలో ఏ ప్రేమ గొప్పది కాదన్నారు. బాగా చదివి మంచి ప్రవర్తనతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు చదువు చెప్పించిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అన్నారు. ఇతర ప్రదేశాల్లో కానీ ఆడపిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులు కానీ తెలియజేయాలి అన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం వి.వెంకట్రావు, వీ టి ఏ సిహెచ్. హే మీనా, ఎమ్మెస్ కేలు ఎస్.కె.అఖిల,తెల్ల సుష్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల వద్ద నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## చిన్నారులు పాఠశాలలకు వెళ్లడానికి ప్రత్యేక ఆటో
### 100 మంది ఎస్టీలకు దుప్పట్లు - కలెక్టర్ మురళి



**బాపట్ల నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ఎస్టీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చీరాల మండలం ఈపురుపాలెం కాల్వకట్టపై నివాసం ఉంటున్న ఎస్టీ గృహాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గిరిజన సంఘం దేవర కొండ రాము ఆధ్వర్యంలో 100 మంది ఎస్టీలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమం కాల్వ కట్టపై జరిగింది. ఎస్టీల అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నానని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎస్టీలు నివాసముంటున్న ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ చలించిపోయారు. ఎస్టీలకు వరాల జల్లు కురిపించారు. ప్రాథమిక అవసరాలు యుద్ధ ప్రాతిపదికన తీరుస్తామని హామీ ఇచ్చారు. కాల్వలో చేపల వేటతో అత్యంత నిరుపేదలుగా జీవనం సాగిస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలను వర్తింప చేస్తానని ప్రకటించారు. జాబ్ కార్డులు జారీ చేసి సమీపంలోనే ఉపాధి హామీ పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కనీసం కూలీ వచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వీధి విద్యుత్ దీపాలు తక్షణమే వేయిస్తామన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా మంచినీటి కొళాయిలు ఏర్పాటుతో సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తామన్నారు. అంగనవాడి కేంద్ర ఏర్పాటు చేసి ప్రీ స్కూల్ నిర్వహణ, చిన్నారులకు పౌష్టికాహారం అందుబాటులోకి తెస్తామన్నారు. గర్భిణులకు కొరకు నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆరేళ్లు దాటిన చిన్నారులు పాఠశాలలకు వెళ్లడానికి అవసరమైన ఆటోను తక్షణమే మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తానన్నారు. ఎస్టీల సమస్యలు స్వయంగా తెలుసుకుని పరిష్కరించాలని ఉద్దేశంతో కలెక్టరేట్లో ప్రతి నెల నాల్గవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని కలెక్టర్ ప్రకటించారు. తద్వారా ఎస్టీల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. ఆధార్ కార్డులు లేని ఎస్టీలను గుర్తించే కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా సర్వే చేపడుతున్నామన్నారు. ప్రాథమికంగా నాలుగువేల మందిని గుర్తించామని, ఇందులో ఇప్పటివరకు మూడు వేల మందికి ఆధార్ కార్డులు ఇప్పించామన్నారు. ఆధార్ కార్డులు ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ వారికి వర్తింప చేస్తామన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న ఎస్టీలకు అన్ని పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పేదరికం ఐక్యత లేక ఎస్టీలు తమ హక్కులు సాధించుకోలేకపోతున్నారని వివరించారు. విద్యతోనే ఎస్టీల జీవితాలలో మార్పులు వస్తాయన్నారు. ఎస్టీలంతా బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఐ ప్రకాష్ రావు తెలిపారు. విద్యతోనే చట్టాలు, హక్కులపై అవగాహన వస్తుందన్నారు. తద్వారా వాటిని సాధించుకోవడంలో ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. ఆ దిశగా ఎస్టీలు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఎస్టీలందరికీ ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ చీరాలలో ముమ్మరంగా చేపడుతున్నామని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్టీలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తహసిల్దార్ గోపికృష్ణ, గిరిజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ కుమార్తెను కలిసిన దళిత నాయకులు



**సత్తెనపల్లి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక మండలి చైర్మన్ గా ఎన్నికైన వెన్నెల ను సత్తెనపల్లి నియోజకవర్గ మాల మహానాడు కమిటీ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గద్దర్ సమాధి ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాంస్కృతిక మండల చైర్మన్ గా వెన్నెల ఎన్నిక కావటం పట్ల సత్తెనపల్లి నియోజకవర్గ ఐక్య మాల మహానాడు కమిటీ నాయకులు ఏకుల రాజశేఖర్, గుంటూరు ఆశీర్వాదం, బిల్లా రవి, తురిమెళ్ళ కోటేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ వెన్నెలను ఘనంగా సన్మానించారు.

## భారతదేశంలో 20 సూత్రాల పథకానికి
# శ్రీకారం చుట్టింది ఇందిరా ప్రియదర్శిని
### రామకోటేశ్వరరావు



**నాదెండ్ల నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో 20 సూత్రాల పథకానికి 1969 లో అప్పటి ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా ప్రియదర్శిని శ్రీకారం చుట్టారని కిసాన్ సెల్ ఉమ్మడి గుంటూరు జిల్లాల మాజీ ప్రధాన కార్యదర్శి బొడ్లపాటి రామకృష్ణ అన్నారు. మండలంలోని సాతులూరు గ్రామంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా ప్రియదర్శిని 104 వ జయంతి సందర్భంగా మంగళవారం సాతులూరు గ్రామంలో రామ్ కోటేశ్వరావు మాట్లాడుతూ 1969 లో బ్యాంకులు జాతీయ కరణ బంగ్లా చరణాగతుల పునరావాస నిర్ణయాలతో పాటు, దేశంలో పంటలు ఉత్పత్తి పెంచడానికి హరిత విప్లవం పేదరికం నిర్మూలన కై గరీబి హటావో నినాదం 20 సూత్రాల పథకం లాంటి ప్రజాకర్షణ పథకాలు చేపట్టింది అన్నారు. 1964 లో భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రిగా ఇందిరా ప్రియదర్శిని బాధ్యతలు చేపట్టింది అన్నారు. వరుసగా 12 సంవత్సరములు భారతదేశపు మహిళా ప్రధానమంత్రిగా కొనసాగారు అన్నారు. 1977లో ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందారన్నారు. అనంతరం 1977 భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు 1977 అక్టోబర్ మూడవ తేదీన జనతా ప్రభుత్వం ఇందిరా ప్రియదర్శిని అరెస్టు చేయగా జాతీయ అసంతృప్తి భారతదేశ వ్యాప్తంగా నిరసనలకు దారితీసింది అన్నారు. 1980 లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి నాలుగోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిందన్నారు. కంగుమని కంఠస్వరం సామాన్యుల్లో కలిసిపోయే ఆమె స్వభావం ప్రజలను ఎంతగానో ఆకర్షించేవి అన్నారు. 1958 లో భారతదేశపు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు 1951 మొట్టమొదటిసారి ఎన్నికల్లో తండ్రి జవహర్లాల్ నెహ్రూ కి, రాయ బరేలి నియోజకవర్గ నుండి జవహర్లాల్ నెహ్రూ ను అత్యధిక మెజార్టీతో గెలిపించింది అన్నారు. 1984 అక్టోబర్ 31వ తేదీ ఆమె ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే ఆమె అధికార నివాసంలో అంగరక్షకులు కాల్చి చంపారన్నారు ప్రతి ఒక్కరు ఇందిరా ప్రియదర్శిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అన్నారు.

## వెంకటాయపాలెం గ్రామంలో
# పొలం పిలుస్తుంది



**బెల్లంకొండ,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** బెల్లంకొండ మండలం వెంకటాయ పాలెం మరియు మాచాయ పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్య క్రమంలో ప్రత్తి, వరి మిరప మరియు కంది పంట పొలాలను సందర్శించడమైనది. ప్రత్తి లో గులాబీరంగు పురుగు ఆశించి రొజెట్టి పూలు గమనించడం అయినది వేపనూనె 1 లీటర్ లేదా ప్రొఫెనోఫోస్ 400 మి లీ లేదా పెర్మాసేక్ట్ 200 మి లీ ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని, మిరప లో ఆకు మచ్చ, బోరాన్ లోపంవలన పూత పిందెలు రాలుట జరుగుతుంది నివారణ కు గాను500 గ్రాములు 78 మరి యు బోరాన్ 200 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచిం చినారు.కంది పైరులో మారుక ఆకు చుట్టు పురుగు ఆశించి ఆకు చుట్టి పత్రహరితం గోకి తింటుంది నివారణ కు గాను వేప నూనె 1500 పి పి ఎం ఎకరాకు 600 మి లీ లేదా క్లోరంత్రానిలిప్రోలు 60 మి. లీ ఒక ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి వారు సూచించడం అయినది.వరి పంట కోత 15 రోజులు ఉన్నది అనగా ఎటువంటి పురుగు మందులు పిచికారి చేయ వలసిన అవసరం లేదని తెలిపినారు.రబి పంటలు ఎంపిక చేసుకునేటపుడు నీటి వసతిని బట్టి పంటలు మొక్కజొన్న మినుములు, పెసర, నువ్వు లు మరియు స్థానికంగా అనుకూలత గల రకాలు ఎంపిక చేసుకోవాలని సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి రహంతుల్లా, గ్రామ ఉద్యాన సహాయకురాలు ప్రత్యూష, మేళం శ్రీ రామమూర్తి, టీకలయ్య, గొర్రె శంకర్ ఆయాగ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల పాలిట
# ఆపద్బాంధవుడు నారా లోకేష్

- కేరళ పోలీస్ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్ టీం
- విడిచి పెట్టిన పోలీసులు భోజనాలు పెట్టి పంపారు
- మంత్రి నారా లోకేష్, ఏపీ ప్రభుత్వం, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన అయ్యప్ప భక్తులు



**మంగళగిరి నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** వారి రాష్ట్రము కాదు.. అక్కడి భాష తెలీదు.. వారికి ఉన్నదల్లా అయ్యప్ప స్వామి పట్ల భక్తి. అ య్యప్ప సన్నిధికి వెళ్తున్న వారి వాహనం ప్రమాదానికి గురైంది. దర్శనం మాట దేవుడె రుగు.. మొత్తం అయ్యప్ప భక్తులంతా కేరళ రాష్ట్రంలోని ఓ పోలీస్ స్టేషన్లో తిండి తిప్పలు లేకుండా పడిగాపులు కాశారు. ఈ సమాచారం ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ కి చేరితే చాలు.. తమకు సహాయం అందుతుందని వారంతా భావించారు. తమ ప్రాంతానికి చెందిన మీడియా ప్రతినిధుల ద్వారా నారా లోకేష్కి సమాచారం చేరి, తన టీంతో కేరళ అధికారులతో మంత్రి మాట్లాడించారు. పోలీస్ స్టేషన్ నుంచి ఎటువంటి కేసు లేకుండా అయ్యప్ప భక్తులను విడిచిపెట్టడంతోపాటు, అప్పటివరకు ఆకలితో ఉన్న అందరికీ భోజనాలు కూడా ఏర్పాటు చేశారు పోలీసులు. తమను ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు నారా లోకేష్ అని గంగాధర నెల్లూరు నియోజకవర్గం గొడుగు చింత గ్రామవాసులు ప్రశంసించారు. ఇబ్బందుల్లో ఉన్న తమకు సహాయం అందించిన ఏపీ ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్, తిరుపతి పార్లమెంటు టిడిపి సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు, మీడియా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు
### మాజీ మంత్రి విడుదల రజిని



**నాదెండ్ల నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి నాయకులు కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తుందని ఈ అక్రమ కేసులకు భయపడేది లేదని మాజీ మంత్రి చిలకలూరిపేట నియోజకవర్గం ఇన్చార్జి విడుదల రజిని అన్నారు. మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో ఈనెల 15వ తేదీ అక్రమ కట్టడాలపై విచారించేందుకు గ్రామానికి వచ్చిన ఎంపీడీవో స్వరూపరానిపై గ్రామ సర్పంచి లక్ష్మీ భర్త వైసీపీ సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి ఎంపీడీవోని అసభ్య పదజాలంతో దూషించి విధులకు విధులకు ఆటంకం కలిగించారని స్వరూప రాణి స్టేషన్లో ఫిర్యాదు చేసింది. స్వరూపారానికి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆదివారం సింగారెడ్డి కోటిరెడ్డి ని అరెస్టు చేసి చిలకలూరిపేట న్యాయాధికారి ముందు హాజరు పరచగా రిమాండ్ విధిస్తూ నరసరావుపేట సబ్ జైలుకి తరలించారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి విడుదల రజిని మంగళవారం నరసరావుపేట సబ్ జైల్లోకి వచ్చి జైల్ ముఖాల సమయంలో కోటిరెడ్డిని పరామర్శించి కేసుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటిరెడ్డి భార్యను పరామర్శించి కేసుల గురించి భయపడాల్సిన పనిలేదని ధైర్యంగా ఉండాలని వైసిపి పార్టీ నీ అండగా నిలుస్తుంది అన్నారు. రజిని వెంట మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త మాటూరి బుజ్జిపై జరిగిన
# దాడిని ఖండించండి
### సిఐటియు



**బెల్లంకొండ, నవంబరు (ఆంధ్రపత్రిక) :** అంగన్వాడీ కార్యకర్తలపై దాడులను ఆపాలి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) అంగన్వాడీ కార్య కర్తలపై దాడులను వెంటనే ఆపాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)పల్నాడు జిల్లా కార్యదర్శి జి మల్లేశ్వరి అన్నారు. నిన్న మండలంలోని మన్నే సుల్తాన్ పాలెం లో అంగన్వాడీ కార్యకర్త బుజ్జి,తన భర్త పై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంగన్వాడీ ఉద్యోగానికి రాజీనామా చేయాలని అసభ్యకరంగా బూతులు తిట్టి ప్రవర్తించి దాడి చేయించిన ఘటనపై అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బెల్లంకొండ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు తమ సమస్యల మీద 42 రోజులు పాటు సమ్మె చేస్తే సమ్మె శిబిరాల వద్దకు వచ్చిన తెలుగుదేశం నాయకులు అంగన్వాడీలకు రక్షణగా ఉంటామని మాట్లాడటం జరిగిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా రక్షణ కల్పిస్తామని మాట్లాడిన పార్టీ కార్యకర్తలు ఈరోజు అంగన్వాడీల పై దాడి చేయడం దుర్మార్గమని ఆమె అన్నారు. అంగన్వాడీలు తమ విధుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేయాలి తప్ప భౌతికమైన దాడులు చేయటం దుర్మార్గమని ఈ దాడులను వెంటనే ఆపాలని లేకపోయేటట్లయితే అధికార పార్టీ నాయకుల దాడులపై జిల్లా వ్యాప్తి ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి రవిబాబు మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, వివో ఏ తదితర చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు తీవ్రమయ్యాయని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం,చట్టం గురించి మాట్లాడిన పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత అవి వారికి కనిపించడం లేదని అన్నారు. రాజీనామాలు చేయమని ఒత్తిడి చేయడం రాజీనామాలు చేయకపోతే దాడులు చేయటాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అంగన్వాడీ ఆశ వివో ఏ మధ్యాహ్న భోజన కార్మికుల పై వేధింపులు చేయటం పెరిగిందని ఇటువంటి విధానాన్ని నిరోధించడానికి స్థానిక శాసనసభ్యులు శ్రీ భాష్యం ప్రవీణ్ చర్యలు తీసుకోవాలని లేకపోతే బాధితులు అందరిని కలిపి ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితాలలో
# ఔషద రంగం చాలా కీలకమైనది



**గుంటూరు నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :** మానవుని నిత్య జీవితంలో ఔషదరంగం చాలా కీలకం గా ఉంటుందని హైదరాబాద్ న్యూ ల్యాండ్ ప్రయోగ శాల నుండి విచ్చేసిన శ్రీ టి. ఏడుకొండలు గారు తెలియ చేశారు. స్థానిక టి. జె. పి. యస్. కళాశాలలో పి. జి. క్యాంపస్ రసాయ న శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో" ఔషద రాంగాలలో ప్రయోగాలు మరియు సాంకేతికత అంశాలు " అనే అంశం మీద ఒక రోజు కార్యశాల నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. అనితాదేవి గారు పేర్కొన్నారు. కార్యశాల లో శిక్షణా పరలుగా విచ్చేసిన శ్రీ. ఏడుకొండలు గారు మాట్లాడుతూ రసాయన శాస్త్ర విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, మానవుని జీవితం ఆరోగ్యవంతంగా ఉండటానికి ఔషదాలు ముఖ్యమైన పాత్ర వహిస్తాయని,ఏ ఔషదానికి ఎంత పరిమాణంలో మందులు కలిపే క్రమాన్ని, ఒక ప్రణాళిక ప్రకారం ఔషదాలు తయారు చేసే స్థితిని గూర్చి వివరించారు. తరువాత పి. పి. టి. వివరణ ద్వారా ఔషదాల తయారీ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుం చి విద్యార్థులకు అవగా హన కలిగించారు. మధ్యా హ్నం సెషన్ లో ప్రయోగ శాలలో కొన్ని ఔషదాలు తయారుచేసి చూపించి తరువాత విద్యార్థుల తో కూడా మందులు తయారీ విధానాన్ని నేర్పించారు. ఈ కార్య శాలలో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ శ్రీ. కె. వి. బ్రహ్మం గారు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర శాఖాదిపతి యం. యల్. యన్. రాజ గోపాల్, అధ్యాపకులు షేక్ సల్మా సుల్తానా మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యశాల అనంతరం విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందించారు.

# మంగళగిరి నియోజకవర్గంలో ఎల్వోసీ చెక్కులు అందజేత



**మంగళగిరి నవంబర్ 19: (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన చల్లపల్లి లక్ష్మినారాయణ, తాడేపల్లి సుందరయ్య నగర్కు చెందిన పెద్దసింగ్ ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యానికయ్యే ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని వారు మంత్రి నారా లోకేష్కు తెలియజేయడంతో తక్షణమే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్వోసీలను విడుదల చేయించారు. ఆ చెక్కులను టీడీపీ నాయకులు బాధితుల ఇళ్లకు వెళ్లి మంగళవారం అందజేశారు. చల్లపల్లి లక్ష్మినారాయణకు రూ.1,08,600 చెక్కును, పెద్దసింగ్ ఈశ్వరమ్మకు రూ. 1,75,000 విలువైన ఎల్వోసీ చెక్కులను అందజేశారు. వైద్య చికిత్సకి సహకారం అందించిన మంత్రి నారా లోకేష్కు బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు నాయుడు నిరుపేదల చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారదాసు, మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇట్టా భాస్కర్, కొడవలి ఆనంద్, యేమినేని సుధాకర్ బాబు, యేసుబాబు, నాగళ్ళ రామకృష్ణ, గోపి దేశి దొనకొండయ్య కళాధర్, కంచర్ల బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ఆ కట్టడాలను కూల్చేయాలి..

(మొదటిపేజీ తరువాయి)

అంటూ పరస సురేష్ కుమార్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ బిల్డింగ్ రూల్స్ 26 ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా వందల కోట్లతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.సీఆర్‌డీఏ, రెవెన్యూ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రమాదకరమైన కట్టడాలు నిర్మించటం చట్టవిరుద్ధం అని న్యాయవాది వాదనలు వినిపించారు. పంచాయతీరాజ్ నిబంధనలకు అనుగుణంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాజకీయ నాయకుల అండదండలతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తక్షణమే ఆ కట్టడాలను కూల్చివేయాలి అంటూ పిటిషనర్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. తక్షణమే కల్వరి టెంపుల్ యాజమాన్యాలకి నోటీసులు జారీ చేసింది. అనంతరం విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## ‘మహా’లో నేడే పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి..

(మొదటిపేజీ తరువాయి)

జవాబిచ్చారు.గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## విశాఖలో అత్యాచార ఘటన..

**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక):** విశాఖలో లా స్టూడెంట్ అత్యాచార ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుం టామని సీపీ మంత్రికి తెలిపారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుం దని మంత్రి అనిత తెలిపారు.

## ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం నేడు విచారణ చేప ట్టింది.సునీత తరఫున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వివేకా హత్యకు సంబంధించి మొదటి నుంచి జరిగిన పరిణామాలను లూథ్రా సీజేఐ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన వ్యక్తిని శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి జైలుకు వెళ్లి బెదిరించారని సిద్ధార్థ లూథ్రా సీజేఐ బెంచ్ కు తెలియజేశారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం అవినాశ్ రెడ్డి, చైతన్యరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో వారిద్దరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.ఇక వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత ఏపీ అసెంబ్లీకి వెళ్లారు. రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనితతో ఆమె భేటీ అయ్యారు. తన తండ్రి హత్య కేసు గురించి ఆమెతో చర్చించారు. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి, జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అనంతరం సీఎంఓ అధికారులను కూడా ఆమె కలిశారు. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. కేసు పురోగతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

## వణికిస్తున్న చలి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నాయి. రాత్రివేళ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. రాబోయే కొద్దివారాలు ఇదే పరిస్థితి కొనసాగే అవ కాశముందని వాతావరణ శాఖ తాజా హెచ్చరిక డిసెంబర్-జనవరి నాటికి తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాల్లో 6 నుంచి 7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారుల మాట. ఏపీలోని ఉమ్మడి విశాఖ జిల్లా విషయానికొస్తే.. మన్యంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పడిపోతున్నాయి. ప్రస్తుతం 11 మండలాలను చలి వణికిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పాడేరు, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో రాత్రి వేళ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి. అరకులో 8. 9 డిగ్రీలు, దుంబ్రిగూడ లో 9.7, మాడుగులలో 10 డిగ్రీలు, ముంచంగిపుట్టు, హుకుంపేటలో 10.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఆయా ప్రాంతాల్లో ఉదయం 10 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చలి మొదలవుతోంది. మన్యం ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ సమస్యగా మారింది. సెల్ సిగ్నల్స్ రాక ఇబ్బందులు పడుతున్నారు పర్యాటకులు. రాత్రివేళ తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు చలి మంటలు వేస్తున్నారు. తెల్లవారుజాము నుంచే రోడ్లపై పొగమంచు కమ్మేస్తోంది. చాలా చోట్ల పగటి వేళ వాహనదారులు లైట్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ విషయానికొస్తే.. రెండురోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. పటాన్‌చెరులో 12.4 డిగ్రీలకు పడిపోయింది. తెలంగాణ అంతటా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాజన్న సిరిసిల్లలోని వీర్నపల్లిలో రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత 13.9 డిగ్రీలు నమోదు కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 12.0 డిగ్రీలుగా ఉంది. రాబోయే కొన్ని వారాల పాటు చలిగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. కొమురం భీం జిల్లా సిర్పూర్ లో 10.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా పొచ్చెరలో 11.8 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిర్మల్ జిల్లా కుంటాలలో 12.6 డిగ్రీలు కాగా.. ఇక మంచిర్యాల జిల్లా ర్యాలీ లో 13.1 గా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయింది. మిగతా జిల్లాల్లోనూ చలిగాలులు వీస్తున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## థాయిలాండ్‌లో నరకయాతన

(మొదటిపేజీ తరువాయి)

సంఘ టనకు సంబంధించి ప్రయాణికులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్‌గా మారా యి. ఎయిరిండియాకు చెందిన ఓ విమానం 100 మందికి పైగా ప్రయాణికులతో నవం బరు 16న థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సి వచ్చింది. అలా 80 గంటలుగా థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో చిక్కుకుపోయాం అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దిల్లీకి వెళ్లేందుకు ప్రయాణికులంతా సిద్ధమయ్యారు. కానీ, విమానంలో చిన్న సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎయిర్‌లైన్స్ మాకు తెలియజేసింది. దీంతో తొలుత ఆరు గంటల పాటు ఎయిర్‌పోర్టులోనే వేచి చూశాం. ఆ తర్వాత సిద్ధంగా ఉన్న విమానంలో మమ్మల్ని ఎక్కించారు. టేకాఫ్ అయిన రెండు గంటల తర్వాత ఫుకెట్‌లో మళ్లీ విమానాన్ని ల్యాండ్ చేశారు. మరోసారి సాంకేతిక లోపం కారణంగానే అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. అలా 80 గంటలుగా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయాం. చిన్నారులు, పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఓ ప్రయాణికుడు పోస్టు పెట్టాడు. ఈ సంఘటనపై ఎయిర్‌లైన్స్ సంబంధిత వర్గాలు స్పందించాయి. టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు వసతులు కల్పించాం. కొందరిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశాం. మరో 40 మంది ఇప్పటికీ ఫుకెట్‌లోనే ఉన్నారు. మరి కొన్ని గంటల్లో వారిని కూడా సురక్షితంగా పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నాయి.

# ఏపికి పోలవరం జీవనాడి

(మొదటిపేజీ తరువాయి)

సంరక్షణకు చర్యలు తీసుకుం దామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. “పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం. ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశాం. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేశాం. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం మేర పూర్తి చేశాం. 28 సార్లు ప్రత్యక్షంగా ప్రజెక్టును సందర్శించాను. 80 సార్లకుపైగా ప్రాజెక్టుపై వర్చువల్‌గా సమీక్షించాను. తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేది.మాపై కక్షతో పోలవరం ప్రాజెక్టు ఆపేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ముర?త్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ఆపేసింది. 2014-19 మధ్య మేం కష్టపడితే.. వైకాపా ప్రభుత్వం వచ్చి నాశనం చేసింది. తొందరపాటు తగదని కేంద్ర సంస్థ చెప్పినా.. గత ప్రభుత్వం వినలేదు. సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ఒక వ్యక్తి దుర్మార్గపు ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయి. గత ప్రభు త్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ. వేల కోట్లు నష్టం వాటిల్లింది. కేవలం 3.08 శాతం పనులు మాత్రమే చేసింది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా. అర పర్సెంటా అని అవహేళన చేశారు. రాయలసీమలో ఎక్కడ చూసినా తెదేపా ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఉన్నాయి. పోలవరం ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుంది. 2014-19 మధ్య ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం కేవలం రూ.4,099 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టుకు రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభం కానుంది. 2026 మార్చిలోపు డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం” అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించానని ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ అప్పగించే యోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. “ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులపై లక్షలాది గుంతలు ఏర్ప డ్డాయి. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగు తున్నాయి. జనవరిలో పండుగల సందర్భంగా రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదా రులు కనిపించాలనే ఉద్దేశంతో.. దృఢ సంకల్పంతో ముందుకుపోతున్నాం.

మన దగ్గర డబ్బుల్లేవు.. ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుంది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో ఉన్న రోడ్ల నిర్వహణ జాతీయ రహదారుల మాదిరిగా టెండరు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి ఇస్తాం. గ్రామం నుంచి మండల కేంద్రానికి ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మిగిలిన చోట్ల టోల్ ఉంటుంది.. అది కూడా బస్సులు, కార్లు, లారీలకు మాత్రమే యూజర్ ఛార్జి ఉటుంది. ఈ విధానం బాగుంటుందని ప్రయోగాత్మకంగా గోదావరి జిల్లాల్లో అమలు చేద్దాం” అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు.

## శబరిమలకు పోటెత్తిన భక్తులు..

**శబరిమల,నవంబర్ 19 :** శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి భారీగా భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. వేలాది సంఖ్యలో తరలిరావడంతో అయ్యప్ప నామస్మరణతో శబరి మారుమోగిపోతుంది. దర్శనానికి దాదాపు పది గంటల సమయం పడుతోంది. సన్నిధానం నుండి పంబ వరకు భక్తులు క్యూ లైన్ లో వేచి చూస్తున్నారు. మండల పూజలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. భక్తుల రద్దీని ముందే ఊహించిన ట్రావెన్ కోర్ దేవస్థానం కమిటీ వారికోసం సహాయక చర్యలను చేపట్టింది.భక్తులను క్యూ లైన్ లో వెళ్లే విధంగా సిబ్బంది చూస్తున్నారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు అత్యవసర సాయం కోసం మెడికల్ క్లినిక్ లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సాయం చేస్తున్నారు. మరోవైపు ఆన్లైన్ లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా కమిటీ దర్శనాన్ని కల్పిస్తోంది. అయినా బక్తులు తగ్గకపోవడంతో దర్శనానికి చాలా




సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల పూర్తయ్యే వరకు భక్తుల తాకిడి అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు.

## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

(మొదటిపేజీ తరువాయి)

ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు 34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు.. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్‌ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి.

## అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ



(మొదటిపేజీ తరువాయి)

అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ప్రశ్నించారు. దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దీనికితోడు పొగమంచు కప్పేయడంతో గాలి నాణ్యతా సూచీ అత్యంత తీవ్రస్థాయికి పడిపోయింది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో దిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. కాలుష్య నగరాల జాబితా గణాంకాలకు సంబంధించి ఓ టేబుల్‌ను పోస్ట్ చేసిన థరూర్.. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం ఢాకాతో పోలిస్తే దిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితిని కొన్నేళ్లుగా చూస్తున్నా, కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. నవంబరు నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాసయోగ్యంగానే ఉండట్లేదు. మిగతా సమయాల్లోనూ అంతంత మాత్రంగానే జీవనం సాగించగలం. ఇలాంటి పరిణామాల మధ్య దిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా అని రాసుకొచ్చారు. మరోవైపు మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించుకోవాలని ఎయిర్‌లైన్లు అడ్వైజరీ జారీ చేస్తున్నాయి.దిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టడంలో అలసత్వంపై దిల్లీ సర్కారును ధర్మాసనం నిలదీసింది.

## నాపై అసత్య ప్రచారాలు

**అసత్య ప్రచారానికి బీజేపీ రూ.500 కోట్లు ఖర్చు చేసింది**

**ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోంది**

**సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు**

**రాంచి,నవంబర్ 19 :** తనపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝూరండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ ట్రై ఏకంగా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని సంకీర్ణ సర్కార్ గురించి అసత్య ప్రచారం చేసేందుకు 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించిందన్నారు. కానీ, నేను ఝూర?ండ్ బిడ్డని.. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదని పిలుపునిచ్చారు. అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని సీఎం హేమంత్ సోరెన్ చెప్పుకొచ్చారు. ఇక, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి కొందరిని ప్రచారానికి కాషాయం పార్టీ తీసుకొచ్చిందని ఝూరండ్ సీఎం ఆరోపించారు. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించి.. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. ఇందు కోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు పెట్టంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఎన్నికల ప్రచారం చేయకుం డా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదని ముఖ్యమంత్రి సోరెన్ మండిపడ్డారు.

## 25 నుంచి శీతాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయ సభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార సభ్యుల మధ్య వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

## మరోసారి డీప్‌ఫేక్ వ్యవహారం

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆర్‌బీఐ స్పందించింది. ఇలాంటి వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డీప్‌ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఆర్‌బీఐ కొన్ని పెట్టుబడి పథకాలు తీసుకొస్తోందని, ఫలానా పెట్టుబడి పథకంలో మదుపు చేయాలని సూచిస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ వ్యవహారం ఆర్‌బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించింది. సదరు వీడియోలతో ఆర్‌బీఐ అధికారులకు సంబంధం లేదని, అవన్నీ ఫేక్ అని స్పష్టంచేసింది. ఆర్‌బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని గుర్తుచేసింది.గతంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ కూడా ఇదే తరహా అడ్వైజరీని జారీ చేసింది. ఎన్‌ఎస్‌ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్ ఇస్తున్నట్లుగా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడంపై ఎన్‌ఎస్‌ఈ స్పందించింది. ఇలాంటి ఫేక్, ఏఐ జనరేటెడ్ వీడియోల బారిన పడొద్దని మదుపర్లకు సూచించింది.

## హిందూ ధర్మాన్ని కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలి తీసుకున్న నిర్ణ యాల పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ హర్షం వ్యక్తం చేసింది.టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, ఆమోదించిన తీర్మానాలను స్వాగతిస్తోన్నామని తెలిపింది.సోమవారం సమావేశమైన కొత్త పాలక మండలి పలు కీలక నిర్ణయా లను తీసుకున్న విషయం తెలిసిందే. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లో దర్శనం కల్పించడం ఇందులో కీలకం. శ్రీనివాససేతు పేరును మళ్లీ గరుడ వారధిగా మార్చడం, అలిపిరిలో దేవలోకానికి కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించింది.అలాగే- టీటీడీలో పని చేస్తోన్న అన్యమత ఉద్యోగుస్థలను సాగనంపాలనీ తీర్మానించింది బోర్డు. వారికి స్వచ్ఛంద పదవీ విరమణ కల్పించడం ఇతర ప్రభుత్వ శాఖల్లోకి సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. అలాగే- తిరుమలలో రాజకీయాలను మాట్లాడటం పైనా నిషేధం విధించింది. నిబంధనలను అతిక్రమిస్తే కేసులను పెట్టాలని పేర్కొంది.స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించాలని, శ్రీవాణి ట్రస్టు రద్దు చేసి టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ చెయ్యాలని, ప్రైవేట్ బ్యాంకులోని డిపాజిట్‌లు ప్రభుత్వ బ్యాంకులకు బదలాయించాలనీ నిర్ణయించింది.ఆయా నిర్ణయాలన్నింటినీ తాము స్వాగతిస్తోన్నామని బీజేపీ లోక్‌సభ సభ్యురాలు, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించేలా, సనతన సంప్రదాయాలను మరింత బలోపేతం చేసేలా బోర్డు నిర్ణయాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అన్నింటికీ మించి- టీటీడీలో పని చేస్తోన్న అన్యమత ఉద్యోగులను సాగనంపాలని నిర్ణయిండం గొప్ప విషయమని పురందేశ్వరి చెప్పారు. ఆలయ కమిటీలు, పాలక మండళ్లు, నామినేటెడ్ పదవుల్లో హైందవేతరులు ఉండకూడదనేది తమ అభిమతమని, దీనిపై చాలా కాలం నుంచి పోరాటం చేస్తూ వచ్చామని అన్నారు.హిందూ ధర్మం గురించి తెలియని వాళ్లు, దాని గురించి అర్థం చేసుకోలేని వాళ్లకు అలాంటి పదవులు ఇవ్వడం వ్యర్థమని పురందేశ్వరి చెప్పారు. హిందూధర్మాన్ని గౌరవించని వాళ్లకు ఆలయాల్లో పదవులు ఇస్తే తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేరని ఆమె స్పష్టం చేశారు.టీటీడీ సహా అన్ని ఆలయాల కమిటీలు, పాలక మండళ్లతో పాటు ఉద్యోగాల్లో అన్యమతస్తులు ఉండకూడదనే విషయం అయిదారు నెలల కిందటే తాము సంతకాల ఉద్యమాన్ని చేపట్టామని పురందేశ్వరి గుర్తు చేశారు. తమ ఆలోచనలకు టీటీడీ కొత్త పాలక మండలి కార్యరూపాన్ని ఇచ్చిందని కితాబిచ్చారు.

# మన మరుగుదొడ్లు ... మన గౌరవం.....

## మరుగుదొడ్ల వినియోగం పై ప్రజల్లో అవగాహన పెంచాలి-ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పారిశుద్ధ్య కార్మికులు సన్మానం- కలెక్టర్ పి ప్రశాంతి






రాజమహేంద్రవరం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): 'శాంతి కోసం ఒక ప్రదేశం' అనే సందేశాత్మక నినాదంతో 2024 మరుగుదొడ్ల వినియోగం పై ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలతో వెళ్లడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం కలక్టరేట్ లో జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా గ్రామీణ నీటి సంఫరా మరియు పారిశుధ్య విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రపంచ మరు గుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతా లను యందు పారిశుధ్య నిర్వహణా వ్యవస్థ ను మెరుగు పరుచు కోవాలన్నారు. డి ఆర్ డి ఎ ద్వారా మహిళల , ప్రజల భాగ స్వామ్యం చేసి మరుగుదొడ్ల వినియోగం పెంచాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణా సామర్థ్యం పెంచడం ద్వారా గ్రామ స్థాయి లో మెరుగైన ఫలితాలు సాధించుటకు కృషి చేయాలి అన్నారు. గ్రా మ పంచాయతీలు నిరంతరం పారిశుధ్య నిర్వహణా వ్యవస్థ మెరుగు పరుచుకోవటానికి పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించాలన్నారు. సమాజ హితం కోరే వ్యక్తులుగా సమాజంలో అత్యంత గౌరవ వ్యక్తులు శానిటరీ సిబ్బంది అని కలెక్టరు పేర్కొన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించిన అవకాశం కలుగుతుం దన్నారు.. కమిటీ హెల్త్ సెంటర్స్, అంగన్వాడి సెంటర్స్, గ్రామాల్లో ఉన్న కమ్యూనిటీ టాయిలెట్స్ ని కూడా మెరుగుపరిచే విధంగా తగిన ప్రణాళిక చేసి అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. పాఠశాల, అంగన్వాడి, మరియు ప్రభుత్వ ఆసుపత్రి వారికి టాయిలెట్ నిర్వహణలో పోటీలు నిర్వహించాలన్నారు. ముందు వరుసలోనే ఉండి మెరుగైన ఫలితాలు సాధించిన వారికి ప్రథమ ద్వితీయ మరియు తృతీయ వర్గాలుగా వర్గీకరించి మొదటి స్థానంలో నిలిచిన వారికి 10 వేల రూపాయల నగదు పురస్కారం అందించాలని సూచించారు. మరుగుదొడ్ల పై అవగాహన శిబిరాలని జిల్లాలో వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఇతర శాఖల సమన్వ యంతో డిసెంబర్ 10 వరకు కొనసాగించాలన్నారు. ప్రజల్లో పారి శుధ్యం మరియు మరుగుదొడ్ల వినియోగంపై లోతైన అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ, కార్య నిర్వహణ అధికారి మరియు సెక్రెటరీ బి.వెంకట గిరి మాట్లాడుతూ సామాజిక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్న వాటిని గుర్తించి వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి తగిన చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే చురుకైన పాత్ర పోషిస్తున్న ఆరుగురు సభ్యులకు జిల్లా కలెక్టర్ చేతులు చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. గంజే వీరమ్మ, నల్లేపు సింహాచలం , పేరంపాలి వీరా స్వామి, ఏ. బేబి , మేరీ, విజయలని జిల్లాలోని అన్ని విభాగాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపుగా సన్మనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి వి గిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రావు, డిఆర్డిఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్ . నాగలత , జిల్లా విద్యాశాఖ అధికారి కే. వాసు దేవరావు, , జిల్లా భూగర్భ జల శాఖ అధికారి వై శ్రీనివాస్, ఐసిడిఎస్ పిడి , జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, ఇతర అధికారులు, సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించిన ఎంఈఓ



వేపాడ,నవంబర్,19(ఆంధ్రపత్రిక):మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని మండల విద్యాశాఖ అధికారి పి.బాలభాస్కరరావు సందర్శించారు. అనంతరం ఫేషియల్ అటెండెన్స్,పాఠశాల హాజరు పట్టి, విద్యార్థుల హాజరు పట్టి,మధ్యాహ్నం భోజనం పథకంకు సంబంధించిన ఫోటోలు,అపార కార్యక్ర మాలకు సంబంధించిన పలు అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.అనంతరం అకాడమిక్ స్టాండర్డ్స్ పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యా ర్థుల అభ్యసనం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణంతో మార్మోగిన శివాలయాలు



అనకాపల్లి, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక): మహాదేవుని జన్మ నక్షత్రం ఆరుద్ర శుభ సందర్భంగా శ్రీ భోగ లింగేశ్వర స్వామి వారికి సామూహిక మహన్యాస పూర్వక రుద్రాభిషేకంలు ఘనంగా నిర్వహించారు. కార్తీక మసం కావడంతో మహిళలు శివ భక్తులు వేకువజాము నుండే. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మార్మోగింది. భక్తులు మహాశివుని విగ్రహాన్ని దర్శించుకుని. అభిషేకాలు జరిపించారు . ఆలయ అర్చకులు పేరూరి సూర్యనారాయణ పర్యవేక్షణలో చిన్ని స్వామి సాత్విక్ శ్రీరామ్ హరి సహకారంతో వేద పండితులు నాగేంద్ర శర్మ వారిచే ఈ కార్యక్రమం నిర్వహించబడినదని ఆలయ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ( SFI )తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు . ఆలయ ధర్మకర్తలు కార్యనిర్వాహణాధికారి పాల్గొన్నారు.

## ఆంధ్రపత్రిక వార్తకు స్పందన

## స్పందించిన రోడ్లు భవనాలు శాఖాధికారులు

### ఏ.ఈ పర్యవేక్షణలో జరుగుతున్నజాకేరు-దబ్బిరాజుపేట రోడ్డు మరమ్మత్తులు

### సంతృప్తి వ్యక్తం చేసిన టీడీపీ నేత బుద్ద అప్పలనాయుడు



వేపాడ,నవంబర్19(ఆంధ్రపత్రిక):మండలంలోని జాకేరు-దబ్బిరాజుపేట రోడ్డులో చేపట్టిన మరమ్మత్తులపై ఆంధ్రపత్రికలో జాకేరు- దబ్బిరాజుపేట రోడ్డులో మరమ్మత్తులకు శ్రీకారం, లోపి ంచిన నాణ్యత అనే శీర్షికన ప్రచురితమైన వార్తపై ఆర్.అండ్.బి అదికారులు స్పందించారు.మంగళవారం ఈ రోడ్డులో జరుగు తున్న మరమ్మత్తులను ఆర్.అండ్.బి ఏ.ఈ స్వామి దగ్గరుండి పర్యవేక్షిస్తూ తగిన మోతాదులో తారువేసి రోడ్డు పనులను పటిష్టంగా చేపట్టాలని సూచించారు.అలాగే జాకేరు టీడీపీ నేత బుద్ద అప్పలనాయుడు కూడా జరుగుతున్న రోడ్డు మరమ్మత్తులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రోడ్డు మరమ్మత్తులను ఈ విధంగా చేపట్టడం వల్ల రోడ్డు పటిష్టంగా ఉండడమే కాకుండా నిధులు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారికి కూడా మంచి పేరు వస్తుందని ఆయన చెప్పారు.

## బకాయి జీతాలను వెంటనే చెల్లించాలి

### ప్రభుత్వ మద్యం దుకాణాల ఉద్యోగుల ఆవేదన




వేపాడ,నవంబర్,19(ఆంధ్రపత్రిక): ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసిన సిబ్బందికి బకాయి జీతాలను తక్షణమే చెల్లించాలని వేపాడ మండలంలోని మద్యం దుకాణాల్లో పని చేసిన సిబ్బంది మంగళవారం కోరారు.ప్రభుత్వం నూతనమద్యం పాలసీ ప్రవేశపెట్టిన నేపథ్యంలో తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన చెందారు. బకాయి జీతాన్ని ప్రభుత్వం చెల్లించక పోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం తమకు రావలసిన జీతాల బకాయిలు ఇవ్వలేదని ఆవేదన చెందా రు. ప్రభుత్వ మద్యం దుకాణాలకు ఇచ్చిన కంప్యూటర్లు, క్యాష్ కౌంటింగ్ మిషన్,సీసీ కెమెరాలు, రిఫ్రిజిరేటర్ తదితర సామాగ్రిని అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా షార్టేజి వచ్చిన డబ్బులు సైతం అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి తమకు ప్రత్యామ్నా య విధులు అప్పగించాలని,అలాగే బకాయి జీతాన్ని చెల్లించే విధంగా అధికారులు చర్యలు చేపట్టి, 15వేల మంది ప్రభుత్వం మద్యం దుకాణాలు ఉద్యోగుల కుటుంబాలను ఆదుకొని తుగు న్యాయం చేయాలని కోరారు.

## శ్రీ భోగ లింగేశ్వర స్వామి చైర్మన్ సత్కరించిన బత్తుల తాతయ్య బాబు పివిజి కుమార్



అనకాపల్లి, నవంబర్ 19(ఆంధ్రపత్రిక): శ్రీ శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవస్థానమునకు చైర్మన్ గా నియమితులైన కాండ్రేగుల సత్యనారాయణ ను అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజి కుమార్ సత్యనారాయణకు సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేక పోరాటంలో చోడవరం మాడుగుల నియో జవర్గాలలో రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఇచ్చిన కార్యక్రమాలకి బుద్ద నాగ జగదీష్ తో కలిసి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉత్తేజ పరిచి ప్రసంగాలు చేసే వారిని, నినాదాలతో ఓరెత్తించే వారిని తాతయ్య బాబు కుమారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు కొణతాల వెంకటరావు విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అలవాటు నుండి యువతను మేలు కొల్పేందు కె అన్ని కళాశాలల్లో "సంకల్పం" జిల్లా పోలీసులు





అనకాపల్లి నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వవికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పర్చి, ఉన్నత లక్ష్యాలను సాధింప జేసేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం టౌన్ పోలీస్ ల ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ: నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ లి"సంకల్పం"లి అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది. వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు మరియు బ్యానర్లు సంబంధిత స్కూల్ మరియు కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న వీడియోలను ప్రదర్శించారు. అదే విధంగా మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలంతోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసుకోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు వడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించలేకున్నారన్నారు.గంజాయి అక్రమ రవాణా మరియు సేవించే వారి పట్ల జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఇంటిలిజెన్స్ సమాచారంతో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నడంతో యువత పట్టుబడుతున్నారన్నారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టుబడిన నిందితులకు గరిష్టంగా 20సం.లు వరకు శిక్ష విధిస్తున్నారంటే ఈ తరహా నేరాలు, చట్టాల తీవ్రతను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకులు డ్రగ్స్ కు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని,తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడితే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాథమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటినుండి బయట పడవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో డ్రగ్స్ వినియోగదారులు, అమ్మే వారి, సరఫరా చేసేవారి సమాచారం 93929 18196 ఫోన్ చేసి గాని వాట్సాప్ ద్వారా గాని సామాజిక బాధ్యతగా తెలియజేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు .ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ జి.ఆర్.ఆర్. మోహన్, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణ, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఎస్సై రమేష్ మరియు డిగ్రీ కాలేజీ లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుఖశాంతులు నెలకొల్పాలన్నదే బ్రహ్మకుమారీల లక్ష్యం



కాకినాడ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): శరీరానికి వ్యాయామం ఎంత అవసరమో మనస్సుకు కూడా అంతే అవసరమని బ్రహ్మ కుమారి రమాదేవి పేర్కొన్నారు. కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం కాకినాడ రాజాజీ వీధిలో ఉన్న బ్రహ్మకుమారి భవనంలో మీడియా మిత్రులతో ఆధ్యాత్మిక, ఆత్మీయ సమావేశంను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భారత దేశం ఒక ఆధ్యాత్మిక శక్తని కొనియాడారు. నైతిక విలువలను పెంపొందించి అందరి జీవితాలలో సుఖశాంతులను నెలకొల్పాలన్నదే బ్రహ్మకుమారిల లక్ష్మన్నారు. ఈ నెల 21వ తేదీన బంగారు రథంపై సోమనాథేశ్వరుడు కాకినాడ నగరంలో ప్రజలకు దర్శనం ఇస్తారని, ఆ రోజు జరగు రథ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో అన్ని రంగాలలో భ్రష్టాచారం పెరిగి రోజురోజుకి నైతిక విలువలు కోల్పోయి దుఃఖ: అశాంతులు పెరిగిపోతున్నాయని ఆమె ఉపరీకరించారు. బ్రహ్మ కుమారీస్ విశ్వ విద్యాలయంలో మమేకమై అక్కడ జరగుతున్న మంచిని సమాజానికి తెలియ చెప్పాలని కోరారు. అనంతరం ఒత్తిడిని ఎలా అధిగమించాలని రమాదేవి హితోపదేశం చేశారు. ఈ సమావేశంలో బికె రజనీ దేవి దీదీ, రామేశ్వరి, మీరా, లక్ష్మి, గంగ, పద్మ, పాపారావు, నాగబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుకి వెలుగునిద్ధాం అవగాహన సదస్సు



అచ్యుతాపురం, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక): అచ్యుతాపురం ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల నందు తెలుగు సంరక్షణ సమితి అనకాపల్లి వారి సౌజన్యంతో తెలుగుకి వెలుగునిద్దాం అనే అవగాహన సదస్సు మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమంలో పూర్వపు మండల విద్యాశాఖ అధికారి శిష్టా తమ్మి రాజు మాస్టర్, అనకాపల్లి ఏఎంఎల్ కాలేజీ ప్రొఫెసర్ కెమిస్ట్రీ లెక్చరర్ సత్యనారాయణ, జర్నలిస్టు మరియు హిందూ మాలతి మరియు తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయులకి అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈసదస్సులో తమ్మిరాజు మాస్టర్ మాట్లాడుతూ తెలుగుని సంరక్షించుకుందామని మాతృభాష తెలుగుని ప్రాధాన్యత ఇవ్వక పోవడం శోచనీయమని, మనమందరము కూడా తెలుగుని ప్రాధాన్యత ఇద్దామని, తెలుగు నేర్చుకుందామని, ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావా లని, పద్యాలు విధానాల్లో మమ్మీ, ఆంటీ ఇటువంటి పదాలను ఆంగ్లంలో పిలిపించు కోవడం సమంజసం కాదని, మమ్మీ అనే పదం దెయ్యము అని పిలవడం అని ఇది ఎంతమందికి తెలుసని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు 93వ సదస్సు కింద ఏర్పాటు చేశామని, ఇలా ప్రతి జిల్లాలోని అవ గాహన తెలుగు సంవత్సర తెలుగుకి వెలుగునిద్దామని అందరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పిఎస్పీ పట్నాయక్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు



నిడదవోలు, నవంబర్19 (ఆంధ్రపత్రిక):పొలం పిలుస్తోందిలో భాగంగా మంగళవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం రావిమెట్ల గ్రామంలో పల్లంట్ల కోట సత్యవతి రైతు పొలంలో వ్యవసాయ అధికారులు పంట కోత ప్రయోగాన్ని నిర్వహించి పంట దిగుబడిని అంచినా వేయించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో 4 పంట కోత ప్రయోగాలు జరుగుతాయని వాటిని రాండం నెంబర్ల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆ పొలాల్లో ఐదు చదరపు మీటర్ల వైశాల్యంలో పంటను కోసి దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందని ఈ నాలుగు ప్రయోగాల సరాసరి దిగుబడిని గత ఐదు సంవత్సరాల్లో వచ్చిన దిగుబడితో పోల్చి పంటలు భీమ అమలు చేయడం జరుగుతుందని తెలి పారు.ఈ పంట కోత ప్రయోగాలు వ్యవసాయ రెవెన్యూ గణాం కశాఖ క్రాప్ఇన్సూరెన్స్ బ్యాంకుకి చెందిన సిబ్బంది మరియు రైతుల సమక్షంలో జరుగుతాయని ఈ పంట దిగుబడుల ద్వారా మాత్రమే దేశ పంటల ఉత్పత్తిని అంచనా వేయడం జరు గుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సత్య నారాయణ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ ఏఎస్ఓ ఎం రాజు ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ బయ్యే ప్రశాంత్ మండల కోఆర్డినేటర్ వై శివకృష్ణ బి మంగరాజు గ్రామ ఉద్యాన సహాయకులు సూర్యప్రకాష్ రైతులు వెలగన సూర్యారావు రామ్గోను వీర వెంకట సత్యనారాయణ వరద వీర్రాజు పల్లంట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూర ఘనంగా అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవ వేడుకలు

### ఆయా గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాలు






వేపాడ,నవంబర్,19(ఆంధ్రపత్రిక):మండలంలోని ఊరూర అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాల సర్పంచులు పంచా యతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బల్లంకి,బానాది, చినగుడిపాల,నీలకంత రాజపురం, వీలుపర్తి, వావిలపాడు,దబ్బిరాజుపేట, చామలాపల్లి,కరకవలస,గుడివాడ జాకేరు,ఆకుల సీతం పేట, సింగ రాయి, జగ్గయ్యపేట, అరిగిపాలెం, సోంపురం, పాటూరు,బొద్దాం,ఓబలయ్యపాలెం, ముకుందపురం, రామస్వామి పేట,కొండగంగుబూడి,తదితరగ్రామాల్లో అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీ ధుల్లో మరుగుదొడ్డి వాడకంతోనే ఆరోగ్యం,వెయ్యకు చెత్త -చెయ్యుకు పాపం,మన ఆరోగ్యం -మన అందరి బాధ్యత అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.అదేవిదంగా గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు శాలువా లు కప్పి ఘనంగా సన్మానాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో ఆరుబయట మల విసర్జన చేయడం వలన గ్రామంలోని ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించి వాడుకో వడంతో ఆరోగ్యంగా జీవించగలరన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మిగతా ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరే ంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా మంగళరం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచ నలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. ఆయన వెంట రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఉద్యాన పంటలపై ప్రగతి సాధించాలి




విశాఖపట్నం , నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): ఉత్తరాంధ్ర 6 జిల్లాలోని 2024-25 సంవత్సరపు ఉద్యాన ప్రగతిపైన ఉద్యానశాఖ కమీషనర్ డాక్టర్.కె.శ్రీనివాసులు విశాఖపట్నం లో సమీక్ష నిర్వహించారు. ప్రగతి పైన పురోగతి ఇంకా బాగా పెంచాలి అలాగే ప్రభత్వ ఆకాంక్ష ప్రకారం 15 శాతం వృద్ధి సాధించాలి అని చూసించారు.ముఖ్యంగా ఆయిల్ పామ్, కూరగాయలు, జామ లాంటి లాభసాటి పంటలు విస్తీర్ణాన్ని, పెంచాలి అలాగే దిగుబడి పెంచాలి అని చూసించారు. అలాగే నీటి సదుపాయం ఉన్న ప్రతి చోట డ్రిప్ కూడా తప్పక వెయించాలి అని చెప్పారు.ఈ సంమావేశం లో ఉద్యాన అదనపు సంచాలకులు అయిన కె.బాలాజీ నాయక్, హరినాధ రెడ్డి అలాగే రాష్ట్ర ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం .వెంకటేశ్వర్లు కూడా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు 6 జిల్లాల నుండి జిల్లా ఉద్యాన అధికారులు, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్లు అలాగే అన్ని జిల్లాల ఉద్యాన అధికారులు ఉద్యాన సిబ్బంది పాల్గొన్నారు.

## 21న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ "మహేష్" ప్రమాణ స్వీకారం



కె.కోటపాడు,నవంబర్19 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ నూతన డైరెక్టర్ గా నియమితులయిన తెలుగుదేశం పార్టీ మం డల అధ్యక్షుడు రొంగలి మహేష్ ఈనెల 21వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయవాడ గొల్లపూడిలో బీసీ సంక్షేమ భవనంలో గురువారం ఉదయం10:00 గంటలకు డైరెక్టర్ గా మహేష్, అలాగే మిగతా డైరెక్టర్లు ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్ర మంలో మాడుగుల నియోజక వర్గంలో కె.కోటపాడు మండలంతోపాటు మిగతా మండలాల తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కూటమి శ్రేణులు, మహేష్ అభిమానులు, స్నేహితులు, శ్రేయోభి లాషులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఎం.డి.యు.వాహనాలకు ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

### తాసిల్దార్ రాజు కిషోర్



మొగల్తూరు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): మొగల్తూరు మండలంలో మొగ ల్తూరు రామన్నపాలెం రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మొగల్తూరు మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ అన్నా రు. మంగళవారం తన కార్యాలయంలో మా" ఆంధ్ర పత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. మొగల్తూరు మండలంలో వ్యవసాయ రైతులు ధాన్యం కొను గోలు కేంద్రాలును సద్వినియోగ పరుచుకొనవలసినదిగా ఆయన కోరారు. మొగల్తూరు మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి డిసెంబర్ నెల రేషన్ కు సంబంధించి కందిపప్పు పంచదార రెండు రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఒక కేజీ కంది పప్పు రు 67 రూపాయలు, అరకేజీ పంచదార రూ17 రూపాయలు చొప్పున ఒక కార్డుదారునికి అందజేస్తారని తెలిపారు. బియ్యం ఉచితంగా అందిస్తారని ఆయన తెలిపారు. మొగల్తూరు మండలంలో రేషన్ డీలర్లు సకాలంలో పూర్తి చేయవలసినదిగా ఆదేశించినట్లు తెలిపారు. ఎం డి యు వాహన దారులు తమ వాహనాలకి రేషన్ సరుకుల ధరల పట్టిక ప్రజలకు కనిపించే విధముగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం



ప్రత్తిపాడు,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): ప్రత్తిపాడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని నియోజకవర్గ పరిచర్య అధికారి శ్రీనివాసరావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం వంత విధానం అవలంబించడానికి మరుగుదొడ్ల వినియోగం ఎంతో అవసరం అన్నారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దీనివల్ల పరిసరాలు శుభ్రతతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని బహిరంగ మలవిసర్జన వల్ల తమతో పాటు పక్కవారికి కూడా అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయన్నారు .

ప్రతి ఒక్కరి జీవితానికి పరిశుభ్రత అతి ముఖ్యమైన విషయమని ఆరోగ్యం బాగుంటేనే ఆయుష్ బాగుంటుందని ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మవరం పంచాయతీ శానిటే షన్ సిబ్బంది పగడాల లోవరాజు నిమ్మకాయల సన్యాసిరావు ఇంజ రపు వీర్రాజులను సన్మానించారు ప్రత్తిపాడు ఎంపీడీవో కుమార్ బాబు ధర్మవరం పంచాయతీ కార్యదర్శి బి కామరాజు గ్రామ సర్పంచి సుశీలబ్బాయి ధర్మవరం గ్రామానికి చెందిన పెద్దలు తెలుగుదేశం పార్టీకి చెందిన అప్పన్న బాబు చిన్నపలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరి డెల్టా అభివృద్ధికి సహకరించండి

### రైతుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి.



అనపర్తి, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక ): గోదావరి డెల్టా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని త ద్వారా రైతాంగానికి ఎంతో మేలు జరుగు తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి శాసనసభలో తన గళాన్ని వినిపించారు , ఏనాడో బ్రిటిష్ కాలంలో నిర్మించిన ధవలేశ్వరం బ్యారేజ్ దిగువన గల ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ప్రధాన కాలువలు, మురుగు నీరు డ్రైయిన్లు అన్నీ గుర్రపు డెక్క తో నిండిపోయాయని దీని వల్ల ఇబ్బందులు కలుగు తున్నాయని ఆయన స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చా రు. రానున్న వేసవి సీజన్లో నైనా సరే గుర్రపు డెక్కను తొలగించి డెల్టా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అయన కోరారు. అదే విధంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అనపర్తి, రాజానగరం, రాజమండ్రి రూరల్, నియోజకవర్గాలలో చాగల్నాడు, వెంకటాపురం పుష్కర పథకాలు లోని భూములు ' డి ' పట్టాలు అవడంవల్ల రైతా ంగం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాట ిని పునరుద్ధరించే ఉద్దేశం ఏమైనా ప్రభుత్వానికి ఉందా? అని ఎమ్మెల్యే సద రు మంత్రులను, ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రస్తా వించారు. గోదావరి డెల్టాలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రధాన కాలువలు 14, కాలు వలు 20, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మెయిన్ కెనాల్స్ 11, ప్రధానమైన కాలువలు 21 ఉన్నాయని అంతే కాకుండా మురుగు నీరు పోయేందుకు మరిన్ని కాలువలు ఉన్నాయని వాటిని పున: రుద్ధరించి బాగు చేయడం ద్వారా రైతాంగానికి సాగు నీరు అందించే పరిస్థితి తీసుకురావాలని తెలిపారు.

తద్వారా ప్రభుత్వం చర్యలు వల్ల రైతులకు మరింత మేలు చేయ గలి గిన వారమ వుతామన్నారు. ఈ సమస్యలు పై జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నా యుడు దృష్టి పెట్టి రానున్న వేసవిలోనైనా డెల్టాను ఆధునికరి ంచే పరిస్థితి ఉందా? లేదా అనే దానిపై అసెంబ్లీ లో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రస్తావించారు.

## వైద్య ఆరోగ్యశాఖకు ఆరోగ్యసహాయకులు మూల స్థంభాలు

### డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు



రాజమహేంద్రవరం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): వైద్య ఆరోగ్య శాఖకు ఆరోగ్యసహాయకులు మూల స్థంభాలని తూర్పుగోదావరి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసహాయకులకు రెండ్రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆనం కళా కేంద్రంలో డీ.ఎం.హెచ్.ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన ప్రసంగం చేస్తూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ఆరోగ్యసహాయకులకు ఎంతో నిష్టాతులైన వారితో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఆశక్తితో నేర్చుకున్న విషయాలను గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా సమాజంలో వైద్య ఆరోగ్య శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలన్నారు. ఆరోగ్యసహాయకులు అంటే గ్రామాల్లో మలేరియా డాక్టర్లుగా ఎంతో అభిమానంగా ప్రజలు పిలిచే వారని, అదే ఆధరాబి.మానాలను ఆరోగ్యసహాయకులు సైతం ప్రజారోగ్యం కోసం నిరంతర కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా ఇంచార్జి అధికారి డాక్టర్ జె.సంధ్య మాట్లాడుతూ, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో ఆరోగ్యసహాయకులు పాత్ర గురించి వివరించారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా వీరు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గురించి జిల్లా మలేరియా సహాయ అధికారి నక్కా వెంకటేశ్వరరావు వివరించారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ ఐ.రామకృష్ణారావు, ఎం.పీ.హెచ్.ఈ.ఓ జీ.ఎస్.ఎస్.నాగు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 51 మంది ఆరోగ్యసహాయకులు విచ్చేసారు.

## ప్రారంభమైన భగవాన్ శ్రీసత్యసాయిబాబా జన్మదినవేడుకలు





కె.కోటపాడు,నవంబర్19 (ఆంధ్రపత్రిక):భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో పాల్గోవడం మనందరి భాగ్యమని శ్రీ సత్యసాయి సేవా సంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు అన్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23వ తేదీన బాబా వారి 99వ జన్మదినంను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కూంద్రపువానిపాలెం శ్రీ రామ, సత్యసాయి మందిరంలో శ్రీ సత్య సాయి వ్రతాలతో జన్మదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీ సత్య సాయి చిత్ర పటానికి సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ పూలమాల వేసి, జె.ఎస్.ఎమ్. ఫిల్లింగ్ స్టేషన్ అధినేత జూరెడ్డి రాము(బంకు రాము) , శ్రీ రావాలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణచే జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. శ్రీసత్య సాయి భజన మండలి కన్వీనర్ కన్నూరు చెల్లిబాబు, శ్రీదేవిదంపతులతోపాటు సుమారు 80మంది మహిళా భక్తులు సామూహిక వ్రతాల్లో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.ఈ వ్రతాలను ఆచరింప చేసిన జిల్లా అధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి వ్రత ఫలితాలను తెలిపారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా సహ సమన్వయకర్త కన్నూరు అప్పల నాయుడు నిర్వహణలో జరిగిన ఈ వేడుకల్లో బాలవికాస్ గురువులు బండారు రామలక్ష్మి, కశిరెడ్డి ప్రసన్న, సాయి భక్తులు బండారు కన్నబాబు కల్లెంపూడి శ్రీను,నాగమణి, ప్రభ,నక్కెళ్ళ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫిర్యాదులు 98 శాతం పరిష్కారం



విశాఖపట్నం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): విద్యుత్ వినియోగదారుల సమస్యలు 98 శాతం పరిష్కారించడం జరిగిందని సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ తెలిపారు. మల్కాపురం సబ్ డివిజన్ కార్యాలయం నందు విద్యుత్ వినియోదారుల సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 5 పిర్యాదులు సి జి ఆర్ ఎఫ్ దృష్టికి వచ్చినవి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్వార్ దాస్ పొలిటెక్నికల్ కాలేజ్ లో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ , స్టూడెంట్స్ తో విద్యుత్ సమస్యలు పరిష్కారము కోసం అవగాహన కల్పించారు. తదుపరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 2 బి కే నాయుడు, ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం మీద ఎం. ధర్మరాజు ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ విద్యుత్ భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ మల్కాపురం ఈ సదరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సంవత్సరంలో యిప్పటికి వరకు 276 సదస్సులు నిర్వహించారు. దాని ద్వారా, 8241సమస్యలు న్యాయస్థానము దృష్టికి రాగా 8109 సమస్యలు పరిష్కరించబడినవి రూ 14,26,650 దరఖాస్తు దారులకు నష్ట పరిహారం చెల్లించామని, ఇంకా 132 సమస్యలు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం విద్యార్థులతో ర్యాలీ



అనకాపల్లి అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక): గ్రామపంచాయతీ తుమ్మపాలలో మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు గ్రామ సచివాలయసిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో జరిగింది ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం 2013 వ సంవత్సరంలో ఐక్య రాజ్య సమితి ప్రతిపాదించింది భారతదేశంలో 2022 సంవత్సరంలో భారతదేశ ప్రధాని సరేంద్ర మోడీ ఇండియాలో కూడా ఈ కార్యక్రమం ప్రారంభించారు ఈరోజు ఈ దినోత్సవ కార్యక్రమము మొదటి గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర నుండి ప్రారంభించి గవరపేట వీధి సచివాలయము మీదుగా మెయిన్ రోడ్ నుండి తుంపాల వీధి మీదుగా గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గరకు ర్యాలీగా చేరుకొని అక్కడ ఇద్దరు శానిటేషన్ వర్కర్లకు సన్మాన కార్యక్రమం గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు చేతుల మీదుగా మరియు గ్రామ పంచాయతీ ఈవో మల్ల సత్య ప్రసాద్ లు సన్మానం చేసి స్వీపర్లును గౌరవించారు.

భారతదేశంలో అన్ని గ్రామ పంచాయతీల నుండి స్వీపర్లు ఎంత గానో కష్టపడి వాళ్ళు మంచి విలేజిలుగా తీర్చిదిద్దడానికి గ్రామానికి సంబంధించిన శానిటేషన్ అంత అవసరమో అంతవరకు ఆ వృత్తులను చేపట్టినటువంటి సేవ లు అతి పవిత్రమైన సేవలుగా గుర్తించవలసిన పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలియజేసు కుంటూ ఉన్నాను కానీ ఈ సిబ్బందికి చాలీచాలని జీతా లు ఇవ్వడం జరుగుతుంది కొన్ని గ్రామ పంచాయతీలు అయితే ఐదో నెలల కు జీతాలు ఇస్తుంటారు కనీసం పారిశుధ్య కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు వాళు జీతాలు ఇచ్చేటట్లు అయితే వాళ్లకు మేలు కలుగుతుందని సమాజానికి ఇంకా మెరుగైన సేవలు అందిస్తారని ఆశిస్తున్నాను అని గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, గ్రామపం చాయతీ ఈవో మల్ల సత్య ప్రసాద్, కోన అప్పారావు వార్డ్ మెంబర్లు ఎంపీటీసీలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




విశాఖపట్నం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): క్యాన్సర్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అధ్యక్షతన జిల్లాలో గల ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. జిల్లాలో క్యాన్సర్ సర్వే కచ్చితంగా చేయాలని అభ ఐడి , మాత శిశు ఆరోగ్య సేవలు గురించి, గర్భిణీ స్త్రీల యొక్క రిజిస్ట్రేషన్ గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు.తదుపరి ప్రెజర్వు యుటరస్ అను కార్యక్రమం పై దాయర్ అను సంస్త నుండి మనోజ్ హైదరాబాదు నుంచి డైలీ అపోలో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ నుంచి డాక్టర్ శ్రీలక్ష్మి, కేజీహెచ్ నుంచి డాక్టర్ సంధ్యాదేవి, విజిహెచ్ నుంచి డాక్టర్ ఉషా ప్రసాద్ మొదలగువారు గైనకాలజిస్టు సమక్షంలో ఈ ప్రెజర్వు యుటరస్ ప్రోగ్రాం పై జిల్లాల్లో గల వైద్య అధికారులందరూ శిక్షణ ఇచ్చారు. దీనిలో భాగంగా హైస్టేరెక్టమీ అనవసరంగా జరగకుండా గర్భవిచ్ఛిత్తులు జరగకుండా చూసుకోవడం ఏ విధంగా, వాటి మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ విషయంలో జిల్లా కలెక్టర్ వైద్య అధికారులందరూ కు గైనకాలజిస్ట్ లు చెప్పింది ఫాలో అవ్వాలని గర్భిణీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, మాత శిశువు ఆరోగ్య సేవలలో భాగంగా మాతృ మరణాలు గాని శిశు మరణాలు గాని సంభవించకూడదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశం నందు ప్రోగ్రాం అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## నేడు "ఫిజియో థెరపి" పై అవగాహన సదస్సు



కె.కోటపాడు,నవంబర్ 19(ఆంధ్రపత్రిక): ఈనెల 20వ తేదీన నిజాం ఫిజియోథెరఫీ ఇనిస్టిట్యూషన్ (హైదరాబాద్)వారి "ఫిజియోథెరపీ" సేవలపై మండల పరిషత్ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులుకు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10.00 గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాంబశివరావు తెలిపారు.

## అపార కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తి చేయండి

### ఎంపీడీవో సి.హెచ్ సూర్యనారాయణ.



వేపాడ,నవంబర్,19(ఆంధ్రపత్రిక):మండలంలో నిర్వహిస్తున్న అపార కార్యక్రమాన్ని చేరవేగంగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు మండల అభివృద్ధి అధికారి సి.హెచ్ సూర్యనారాయణ తెలిపారు.మండల కేంద్రం వేపాడ గ్రామపంచాయతీ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న అపార కార్యక్రమాన్ని పరిశీలించి శరవేగంగా పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వంప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపరచుకోవా లన్నారు. విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేసుకోవడానికి ఈ అపార కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమ ంలో ఆయనతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి అష్టాదశ సోపాన పడిపూజ



కె.కోటపాడు,నవంబర్19(ఆంధ్రపత్రిక): స్థానిక శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల అయ్యప్ప స్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి అష్టాదశ సోపాన పడిపూజను అత్యంత భక్తి,శ్రద్ధ నియమ నిష్టలతో అయ్యప్ప మాల ధారకులు ఘనంగా నిర్వహించారు.భూపతి అప్పలరాజు గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజోత్సవం సాయంత్రం 6:00 గంటల నుండి ప్రారంభమైంది.

ముందుగా గణపతి హెూమం, నవగ్రహ మండప ఆరాధన ఉత్సవాలు రాణి వేణుగోపాలశర్మ, గొండు పాలెం అయ్యప్ప పీఠం గురుస్వామి బండారు వెంకటరమణ మూర్తి మాస్టారు ఆధ్వర్యంలో జరిగాయి.

అయ్యప్ప స్వామి పడిపూజ అనంతరం పడిమెట్లనెక్కి కన్నెస్వాములు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. వివిధ మండలాల నుంచి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.ఆలయం ప్రాంగణం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మ్రోగింది.

# వైసిపి నిర్వాకం.. ఎత్తిపోతల పథకాలకు గ్రహణం..

## టెండర్లు..... కాంట్రాక్టర్లు..... బిల్లులు తప్ప చేసిందేమీ లేదు...

**రాజానగరంలో ఏడు ఎత్తిపోతల పథకాల నిర్వహణ గాలికి వదిలేసిన గత ప్రభుత్వం-ఐదేళ్ల వైసిపి పాలనలో.. వ్యవసాయ రంగంలో విధ్వంసం-పంట పొలాలకు సాగునీరు అందక.. నష్టపోతున్న రైతులు-కాలువలకు పూడికలు తక్షణం తీయించాలి-ఎత్తిపోతల పథకాల నిర్వహణ తక్షణం చేపట్టాలి-రాజనగరం రైతులను ఆదుకుని.. వ్యవసాయాన్ని కాపాడాలి-అసెంబ్లీలో రాజాన గరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.**





**అమరావతి/రాజమహేంద్రవరం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** రాజానగరం నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు ఉపయోగపడాల్సిన ఏడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు.. గత ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలనలో దారుణంగా దెబ్బతిన్నాయని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని దుయ్యబట్టారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాజానగరంలోని వ్యవసాయం, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడారు. రాజానగరం నియోజకవర్గంలో పుష్కర ఎత్తిపోతల పథకం, చాగల్నాడు, పురుషోత్తపట్నం, తొర్రిగడ్డ, వెంకటనగరం, కాటవరం ఏపీఎస్ఆర్టీసీ, తొర్రిగడ్డ పంపిన స్కీము మొత్తం ఏడు ఎత్తిపోతల పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వాటి మరమ్మత్తులకు నిధులు కేటాయించకుండా.. నిర్వహణను గాలికి వదిలేసారని ఎమ్మెల్యే బలరామకృష్ణ ధ్వజమెత్తారు. టెండర్లు పిలిచారు.. కాంట్రాక్టర్లు ఉన్నారు.. బిల్లులు పెట్టుకుంటున్నారు తప్ప ఏ విధమైన నిర్వహణ చేయలేదని మండిపడ్డారు. ప్రతి ఎత్తిపోతల పథకానికి సంబంధించి 50 శాతం మోటార్లు పనిచేయడం లేదన్నారు. దీంతోపాటు కాలువలు పూడికలు తీయకపోవడం వల్ల.. పంటలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చివరి ఎకరాకు సాగునీరు అందించలేని పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. మన కూటమి ప్రభుత్వం కచ్చితంగా కాలువలలో పూడికలు తీయించి.. రైతులకు సాగునీరు అందించే పరిస్థితి ఉందా? అని ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రశ్నించారు. మా నియోజకవర్గంలో 50 శాతం భూములు ప్రాజెక్టుల భూసేకరణలో రైతులు కోల్పోయారని.. మిగిలిన 50 శాతం భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. వైసీపీ పాలనలో కాలువలకు పూడికలు తీయక పోవడం వల్ల గండ్లు పడిపోయి చివరి ఎకరా వరకు నీరు వెళ్ళని పరిస్థితి ఏర్పడిందన్నారు. తొర్రిగడ్డ పంపింగ్ స్కీంకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఈ పంపింగ్ స్కీం కట్టకపోవడం వల్ల 30 వేల ఎకరాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీం అందుబాటులోకి వస్తే 30 వేల ఎకరాలను మునిగిపోకుండా కాపాడవచ్చు అన్నారు. రాజానగరం నియోజకవర్గంలోని ఏడు ఎత్తిపోతల పథకాల నిర్వహణ సక్రమంగా జరగాలి అని కోరారు. ఏడు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి కాలువలకు పూడికలు తీయించాలని తెలిపారు. సూరంపాలెం రిజర్వాయర్ కి సంబంధించి అదనపు నీరంతా శ్రీరంగపట్నం గ్రామం మునిగిపోతుందని.. గత 50 ఏళ్లుగా ఇక్కడ పంట పొలాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ సంవత్సరం 13 సార్లు పంట పొలాలు నీట మునిగాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. సూరంపాలెం రిజర్వాయర్ వల్ల శ్రీరంగపట్నం మునిగిపోకుండా.. పంట పొలాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు..

**ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రశ్నకు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ....**లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు సజావుగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలవల నిర్వహణ సక్రమంగా చేయకపోవడం వల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులకు నష్టమే కాకుండా వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలనలో లస్కర్లకు కూడా జీతాలు ఇవ్వలేని దారుణమైన స్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో 1040 ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉంటే.. సుమారు 400కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు . ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు.. కాలువల్లో తూడు, గుర్రపు డెక్క తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో చర్చించడం జరిగిందని సభకు తెలిపారు. గుర్రపు డెక్క తోడు తొలగించడానికి జూన్ 21వ తేదీనే 79 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు . ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్టోబర్ నెలలో జీవో 65 ద్వారా 220 కోట్ల రూపాయలను అత్యవసరంగా గుర్తించిన 2323 పనులకు కేటాయించడం జరిగిందన్నారు. ఇవి ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు . కచ్చితంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునర్జీవం కలిగించడంతో పాటు.. ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేశారని మంత్రి రామానాయుడు తెలిపారు.

**పోలీసు వ్యవస్థను మరింత బలపర్చాలి.. సౌఖ్యార్యాలు వసతులు మెరుగు పరచాలి.. అర్హులైన వారికి సక్రమంగా ప్రమోషన్లు ఇవ్వాలి.. హోమ్ గార్డులకు అండగా నిలవాలి..లోన్‌యాప్‌ల ఆగడాలు నివారణకు కఠినచట్టం తేవాలి.. ఆడపిల్లల మిస్సింగ్ లపై విచారణ జరగాలి..మహిళల రక్షణకు బలమైన చట్టం ఉండాలి..హోంమంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే బలరామకృష్ణ ....**

గత ప్రభుత్వం పోలీసు శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పోలీసు వ్యవస్థ, వారి పనితీరు, సౌకర్యాలపై మాట్లాడారు. పలు కీలకమైన అంశాలను స్పీకర్ ద్వారా హోంమంత్రి అనిత దృష్టికి తెచ్చారు. చాలా మండలాల్లో పోలీస్ స్టేషన్ లో గాని, పోలీసులకు గాని సరైన వసతి, సౌకర్యాలు లేవన్నారు. స్టేషన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. సమాజ పరిరక్షణలో కీలకమైన ఈ శాఖకు చాలాచోట్ల సరైన వాహనాలు కూడా లేవని తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా పోలీసు వ్యవస్థను భ్రష్టు పెట్టించిందని విమర్శలు వ్యక్తం చేశారు. వాళ్లకు అనుకూలంగా పనిచేసిన పోలీసులకు పదోన్నతులు కల్పించడం, అక్కుని చేర్చుకోవడం చేస్తూ.. నిబద్దతగా, నిజాయితీగా వ్యవహరించిన పోలీసులను విఆర్‌ఓ పెట్టడం, వాళ్లపై కక్ష సాధింపులకు దిగడం వంటి చర్యలకు పూనుకుందని బత్తుల సభ దృష్టికి తెచ్చారు. పోలీసు స్టేషన్ లలో సౌఖ్యార్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. డిఎస్పీ, సిఐ, ఎస్ ఐ లకు ఇక్కడ సొంత కార్యాలయాలు కూడా లేవన్నారు. అన్నీ ప్రయివేటు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. వ్యవస్థ సక్రమంగా నడవడంలో పోలీసులు పనితీరు ప్రధానమైనది అన్నారు. శుభకార్యాలకు, ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా జరగడానికి, జాతరలు, పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల విధి నిర్వహణ కీలకమైనదన్నారు. పొలిటికల్ నాయకులకు రక్షణ పరంగా కూడా వాళ్ళ పనితీరు ప్రధానమైనదన్నారు. నిద్రాహారాలు లేకుండా, కొన్నిమార్లు ఇంటికి దూరంగా ఉంటూ బాధ్యతలను నిర్వహిస్తూ... శాంతి భద్రతలను పరిరక్షించి ఆశాఖకు సరైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. పోలీసు శాఖను గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దారుణం అన్నారు. దీనిని పై మన ప్రభుత్వం దృష్టి సారించి, పోలీసు శాఖను బలమైన వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. వారికి కనీస సదుపాయాలు కల్పించడంతోపాటు, వసతి సౌకర్యాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఒత్తిడి లేని పనితీరుకు అవకాశం కల్పించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. నిజాయితీగా పనిచేసే పోలీసులకు సక్రమంగా ప్రమోషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. హోమ్ గార్డుల జీవితాలు అత్యంత దుర్భరంగా ఉన్నాయి. వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కష్టం ఎక్కువ, జీతం తక్కువ అన్నట్టుగా.. చాలీచాలని జీతాలతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి జీతభత్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీడుకోవలని హోంమంత్రి ని కోరారు. అలాగే లోన్ యాప్ లతో యువత నిర్వీర్యం అవుతోందని ఎమ్మెల్యే బత్తుల సభ దృష్టికి తెచ్చారు. యువత లోన్ యాప్ ల వలలో చిక్కుకుని జీవితాలను దుర్భరం చెడుకుంటున్నట్లు తెలిపారు. ఈ యాప్ లద్వారా.. వారి డే టాను సేకరించి అక్రమార్కులు రెచ్చిపోతున్నారని బత్తుల సభ దృష్టిలో పెట్టారు. ముఖ్యంగా ఆడ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న లోన్ యాప్ లపై చర్యలు తీసుకునే వ్యవస్థలను బలపరచాలని ఆయన కోరారు. లోన్ తీసుకున్నవారు సమయానికి కట్టకపోతే గనక ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ విచ్చలవిడిగా ప్రచారాలు నిర్వహించి అనేకమంది యువత జీవితాలను.. లోన్ యాప్ నిర్వాహకులు దుర్భరంగా మారుస్తున్నారని బలరామకృష్ణ వెల్లడించారు. ముఖ్యంగా ఆడపిల్లలు సైతం ఈ లోన్ యాప్ ల బారినపడి బాదితలుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలకు రక్షణ కల్పిం చాలని కోరారు. అనేకమంది ఆడపిల్లలు కనిపించకుండా పోతున్నారని ఆయన సభ దృష్టికి తెచ్చారు. అయితే లవ్ వ్యవహారంతో వెళ్లిపోయారని ప్రచారం చేస్తూ వాటిపై కేసులు కూడా నమోదు చేయని పరిస్థితి చాలా చోట్ల నెలకొందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇటువంటి కార్యక్రమాలు అత్యధికంగా జరిగాయని బలరామకృష్ణ సభ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించే విధంగా కఠిన చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు.

### పుణ్యక్షేత్రాల అభివృద్ధికి..నిధులివ్వండి...

**రాజానగరం నియోజకవర్గంలో మూడు ప్రశిద్ది ఆలయాలపై ప్రస్తావన.... వైసిపి విధ్వంశ పాలనలో ఆలయాలు నిర్వీర్యం అయ్యాయి.. దేవాదాయ శాఖ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వండి..- అసెంబ్లీలో ఎమ్మెల్యే బలరామకృష్ణ...**

దేవాదాయ శాఖ బడ్జెట్‌లో రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పుణ్యక్షేత్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన రాజానగరం నియోజకవర్గంలోని పలు ఆలయాల పరిస్థితిని వివరించారు. ఈ క్రమంలో.. అత్యంత ప్రతిష్టాత్మకమైన కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం గురించి ఎమ్మెల్యే ప్రధానంగా ప్రస్తావించారు. ఇది అత్యంత పురాతనమైన, ప్రసిద్ధి ప్రసిద్ధి చెందిన స్వయంభూ క్షేత్రమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఆలయ అభివృద్ధిపై గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్పష్టం చేశారు. దీని అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి, బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలని స్పీకర్ ద్వారా బత్తుల బలరామకృష్ణ దేవాదాయ శాఖ మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గంలో గల మరొక ప్రసిద్ధ ఆలయం గురించి కూడా బత్తుల ప్రస్తావించారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయం కూడా అత్యంత పురాతనమైన ఆలయం అని ఆయన అన్నారు. పురాతనమైన ఈ స్వయంభూ దేవాలయాన్ని గత వైసిపి ప్రభుత్వం సాగించిన విధ్వంసంలో భాగంగా పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన సభ దృష్టికి తెచ్చారు. ఈ ఆలయాన్ని మళ్లీ పునర్నిర్మించడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. అలాగే కోరుకొండ సమీపంలోని కనుపూర్ లో వేంచేసియున్న భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం కూడా అత్యంత విశిష్టత గాంచిన ఆలయం అని పేర్కొన్నారు. ఈయాలయానికి కూడా దేవాదాయ శాఖ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా బలరామకృష్ణ శాసన సభ సమావేశాల్లో మంత్రి దృష్టికి తెచ్చారు. తమ నియోజకవర్గంలో విశిష్టమైన ఈ ఆలయాలకు ప్రాధాన్యత ఇచ్చి, వీటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రీసర్వే భూసమస్యల అర్జీలపై విచారణ చేసి పరిష్కరిస్తాం



**కె.కోటపాడు,నవంబర్19(ఆంధ్రప్రత్రిక):** రీ సర్వే భూ సమస్యల గ్రామ సభల్లో వచ్చిన అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక తహశీల్దార్ పి.భాగ్యవతి అన్నారు. గతనెల 17వ తేదీ నుంచి రీ సర్వే భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలో భాగంగా మంగళవారం మండలంలోని శృంగవరం గ్రామంలో సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. ఈ సభలో వచ్చిన 37 అర్జీలను తహశీల్దార్ భాగ్యవతి స్వీకరించారు. మండల సర్వేయరు కె.రామచంద్రమూర్తి, సర్పంచ్ ప్రతినిధి సింగంపల్లి సత్యవతి శ్రీనివాసరావు, శృంగవరం, మర్రివలస గ్రామాల మాజీ సర్పంచ్ ల ప్రతినిధులు కొట్టాన ఈశ్వరరావు, కొట్టాన సూరిదేముడు, వి.అర్.ఒ.రాజేశ్వరి, సర్వేయర్లు కాసునాయుడు, మండలంలో పలు గ్రామాల సర్వేయర్లు కేశవ, ఉమామహేష్, సూర్య, కిరణ్ తదితరులు సభలో పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో ఏవివి కుమార్



**అనంతగిరి, నవంబర్19 (ఆంధ్రపత్రిక):** మండలంలోగల అనంతగిరి ,కాశీపట్నం, పినకోట సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ సెంటర్ లను మంగళవారం నుండి ప్రారంభించిన నేపథ్యంలో ఎంపీడీవో ఏవి కుమార్ మంగళవారం అనంతగిరి ఆధార్ కేంద్రాలని పరిశీలించారు .లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఆధార్ సేవలను అందించాలన్నారు .ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. లబ్దిదారులు ఆయా ఆధార్ కేంద్రాలకు వెళ్లి ఆధార్ తీసుకోవాలని ఆయన కోరారు. ఆధార్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుమునే తీసుకోవాలని ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు .ఆధార్ కేంద్రాల్లో ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తేవాలని ఎంపీడీవో కుమార్ తెలిపారు .

## మొగల్తూరు శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా అభిషేకాలు



**మొగల్తూరు, నవంబరు19 (ఆంధ్ర పత్రిక):** మొగల్తూరు గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం ఆలయ అర్చ కులు శ్రీనివాసచార్యులు స్వామివారికి కలగ పువ్వులతో ప్రత్యేక అలంకరణ జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆయన ఘనంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్సీ కోడ్ అమలు వలన తీర్మానాలు లేకుండా సర్వసభ్య సమావేశం: త్రిశూల్ పాణి



**మొగల్తూరు,నవంబర్ 19(ఆంధ్ర పత్రిక):** మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఈ నెల 30వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ అందే సూర్యవతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మొగ ల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాని మంగళవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మొగల్తూరు మండలంలో గల ప్రజాప్రతినిధులు సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు విధిగా హాజరు కావలసినదిగా ఆయన కోరారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఏ విధమైన కొత్త తీర్మానాలు చేయకూడదని కారణంతో అధికారులుతో సమీక్ష నిర్వహిం చవలసి ఉన్నదని ఆయన తెలిపారు.

## ప్రకృతి విపత్తులు, ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు



**అచ్యుతాపురం, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక):** ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగత్తలపై ప్రజలను అప్రమత్తం చేయుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్.డి.ఆర్.ఎఫ్)10వ బెటాలియన్ టీం కమాండరు వై. సత్యనారాయణ మంగళవారం తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నవంబరు 11వ తేదీ నుండి 27వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారం కోస్తా తీర మండలాలలో గల గ్రామాలు, పాఠశాలలు మరియు పరిశ్రమలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమం ద్వారా ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ మరియు నిర్వహణపై చేయకూడనివి, ఉరుములు, మెరుపు, దుమ్ము, వడగండ్ల వాన, కుంభవృష్టి మరియు బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం అచ్యుతాపురం మండలం కొం డకర్ల వద్ద స్థానిక అధికారులు, ప్రజలు, ఆపదమిత్ర లతో సమావేశం నిర్వహించి ప్రమాదంలో గల వారిని కాపాడటం, సిపిఆర్, తదితర అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించినట్లు, మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు.

## అసెంబ్లీలో స్థానిక సమస్యలు ప్రస్తావించినందుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు అభినందనలు

### జడ్పిటిసి నర్మాల కుమార్



**అచ్యుతాపురం, నవంబర్ 19, (ఆంధ్ర పత్రిక):** స్థానిక సంస్థలు బలోపేతం గురించి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శాసన సభలో ప్రస్థావించటం బాగుందని, కానీ ఎలమంచిలి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో జరుగు తున్నది ఏమిటని ఎమ్మెల్యే సుంధారపు విజయ్ కుమార్ ను కో-జడ్పీటీసీ నర్మాల కుమార్ ప్రశ్నించారు. పంచాయతీల్లో సర్పంచులకు సంబంధం లేకుండా కాంట్రాక్టర్లకు ఉపాధి హామీ పథకం పనులు అప్పగించడం ఏమి టని, నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు చేసిన ప్రతిపా దనలకు ఎందుకు అమలు నోచుకోవడం లేదని జడ్పిటిసి నర్మాల కుమార్ స్థానిక విలేకరులతో మంగళవారం ప్రశ్నించారు. మండల, జిల్లా పరిషత్ నిధులతో కోట్లాది రూపాయలు ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరు అయిన ప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు అడ్డుపెట్టుకొని పనులు జరగకు ండా చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని తప్పుపట్టారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు విలువ ఇవ్వకుండా, స్థానిక సంస్థల పటిష్టలు గురుంచి ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు అడ్డం కాకూడదని చెప్పి ఎమ్మెల్యే ఉపాధి హామీ పథకం విషయంలో వేరే పార్టీలో ఉన్న సర్పంచులను ఇబ్బందులకు గురి చేయడం, అవమానపరచడం తగదని అన్నారు. మీకు తెలిసే జరుగుతుందో, తెలియకే జరుగుతుందో సర్పంచులకు సంబంధం లేకుండా గ్రామాల్లో పనులు చేయడం, స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ఎలా అవుతుందని ప్రశ్నిం చారు. ప్రజా ప్రతినిదులకు సంబంధం లేకుండా ఉపాధి హామీ పథకం పనులు కాంట్రాక్టర్ల ద్వారా చేయించటం ప్రజా ప్రతినిధులను అవమాన పరచటం అని ఆయన అన్నారు.

## సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు



**అయినవిల్లి ,నవంబర్ 19, (ఆంధ్రపత్రిక):** తత్తరమూడి గ్రామంలో వేం చేసున్న లక్ష్మీ గణపతి స్వామి వారి దేవాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా లక్ష్మి గణపతి స్వామి వారికి క్షీరాభిషేకం దత్తనాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని ధరించి తమ మొక్కలు తీర్చుకున్నారు భక్తులందరికీ ఉచిత ప్రసాదాన్ని ఆలయ కమిటీ పంపిణీ చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పైడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**మధురవాడ,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):**శ్రీ పైడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. 7 వార్డు పరిధి మధురవాడలోని డాక్ యార్డు కోలనీలో నిర్మించిన శ్రీ పైడి మాంబ అమ్మవారి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠను శతాధికా ప్రతిష్టాచార్యులు అధికార్ల కాళిదాసు బృందం ఆధ్వర్యంలో మంత్రోచ్చరణ మధ్య భక్తుల కోలాహలంగా నిర్వహించారు. ఉదయం యంత్ర పూజలు, ఆదివాస హెూమం, నవ దుర్గా హెూమం జరిపారు . ఉదయం 11:11 నిమిషాలకు అమ్మవారి ప్రతిష్టాపన మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, బలిహరణం, నేత్రోన్మిలనం దృష్ట కుంభం వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. అమ్మవారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతి ష్ఠానంతరం పూర్ణహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు జరిగిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా మొదటి రోజు ఉదయం మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనము, బ్రుత్విక్కరణము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశాహ్వానము, అగ్ని ప్రతిష్ట, అధివాస హెూమం, మృతికస్థానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు . అదే రోజు సాయంత్రం సాయంత్రం 6 గంటలకు గణపతి హోమం, మూర్తి హెూమం, లక్ష్మీగణపతి హెూమం, దుర్గా హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.రెండవ రోజు ఆదివారం ఉదయం వేదవిన్నపం, స్థాపిత పూజలు, కలశ పూజలు, అమ్మవారికి పంచామృతాభిషేకం, జలాధివాసం జరిపారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, దాన్యాధివాసము, ఫలాదివాసము, శయ్యాధివాసము, పుష్పనివాసము వంటి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు, బంగారు అశోక్ కుమార్, సక్కాన శ్రీధర్ ,చిన్నం నాయుడు.. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు వి .నాగమ్మ ,ఎస్ .పాపమ్మ ,ఆర్. నారాయణమ్మ ,యం.బుడ్డమ్మ ,ఆలయ కమిటీ అధ్యక్షులు వై .ఎర్రన్న ,ఉపాధ్యక్షులు ఆర్ .లోకేష్ ,కోశాధికారి ఎస్ .సాయి ,సెక్రెటరీ యు .లోకేష్ జాయింట్ సెక్రెటరీ ఎస్ .పవన్ సభ్యులు డి .సింహాచలం ,జి. ఈశ్వరావు ,డి .రామయ్య ,వై .ఆదినారాయణ ,బి .సురేష్ ,పి .అర్జున్ ,బి .దీనా ,పి .గోవింద్ ,బి .జైరామ్ ,వై .నవీన్ ,జి .నూకరాజు ,ఎన్ .రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకరాపల్లిలో సోషల్ ఆడిట్ గ్రామసభ



**మునగపాక, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక):** మండలంలో కాకరాపల్లి గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయలతో జరిగిన పనులకు సంబం ధించి మంగళవారం సర్పంచ్ కొల్లి ముసలయ్య నాయుడు అధ్యక్షతన మం గళవారం గ్రామసభ జరిగింది. ఏపీఓ శివ సోషల్ ఆడిట్ నివేదిక చదివి వినిపించారు. ఉప సర్పంచ్ పిట్టా అపర్ణ మంగరెడ్డి మాట్లాడుతూ సోషల్ ఆడిట్ నివేదిక, గ్రామ సభ తీర్మానాలు తమకి కాఫీ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీ మనోజ్, ఎస్ఆర్పీ రాజేంద్ర, ఎంపీటీసీ ఇల్లా శిరీష నాగేశ్వరావు, కొయ్యా రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ పిట్టా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# వేడుకగా కార్తీక దీపోత్సవం



- దీపోత్సవం జ్ఞాన జ్యోతులు వెలిగించాలి
- కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ...
- గోవిందనామస్మరణతో మారుమోగిన టీటీడీ పరిపాలన భవనం మైదానం
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు




**తిరుమల, నవంబర్ 18 (ఆంధ్రపత్రిక):** వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనదని, ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ ఉద్ఘాటించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని మైదానంలో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఈ సందర్భంగా సిద్ధేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ అనుగ్రహ భాషణం చేస్తూ దీపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుందన్నారు. కార్తీక మాసంలో టీటీడీ ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించడం సంతోషకరమన్నారు. శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞాన మనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని చెప్పారు.దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందన్నారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని స్వామీజీ ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. టీటీడీ ఈవో జె.శ్యామల రావు, బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చ కులు వేణు గోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు,, హెచ్డీపీపీ ప్రత్యేక అధికారి రాజగోపాల్, సెక్రటరీ రఘునాథ్, అడిషనల్ సెక్రటరీ శ్రీ రాంగోపాల్, వేద పండితులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## కార్తీక మహా దీపోత్సవం ఇలా...

ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు యతి వందనం, వేదస్వస్తి అనంతరం దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి, శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు వైఖానస ఆగమశాస్త్రబద్ధంగా విష్వక్సేన పూజ, పుణ్యా హవచనం, శ్రీనివాసర్చన నిర్వహించారు. ఎస్వీ వేద విశ్వవి ద్యాలయం పండితులు విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం చేశారు. ఆ తర్వాత అర్చక స్వాములు శ్రీ మహాలక్ష్మి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది. చివరగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోవిందనామాలు పాడుతుండగా నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించారు.





గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా గోవాలో కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మరియు ఇతర కమిటీ సభ్యులకు స్వాగతం పలికిన గోవా రాష్ట్ర ఎస్‌బిఐ మరియు కెనరా బ్యాంకు అధికారులు...

# పుట్ట తేనె, డ్రైఫ్రూట్స్‌తో పరమేశ్వరునికి అభిషేకం

### రుద్రునికి రుద్రాక్ష ధారణ



రుద్రునికి రుద్రాక్ష ధారణ...



పరమేశ్వరునికి పుట్ట తేనె డ్రైఫ్రూట్స్‌తో అభిషేకం...

**హైదరాబాదు,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** కార్తీక మాసములో విశేషమైన పరమేశ్వరుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మల్లన్నకు అభిషేకం, సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకునికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. కార్య సిద్ధి కలగాలని గరికతో పూజ, మరియూ వినాయకునికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాళ్ళ నైవేద్యం సమర్పించారు. మంగళవారం అమ్మవారికి, శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించారు. పరమేశ్వరుని జన్మ నక్షత్రం సందర్భంగా ప్రదోషకాలంలో పూజ, 1008 దీపాలను వెలిగించి సహస్ర దీపాలంకరణ దీపోత్సవం, స్వామివారికి ఉయ్యాలలో పవళింపు సేవ నిర్వహించారు. మహిళలు భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పామర్తి సౌజన్య, గాదిరాజు సుభాషిణి, వాకిటి పుష్పలత, సరిత, ఆత్మూరి సత్య రాణీ తదితరులు పరమేశ్వరుని గీతాలను ఆలపించారు."ఆరుద్రా" నక్షత్రమును పురస్కరించుకుని "మహాదేవునికి" విశేషముగా పంచామృతాలతో,మంగళ ద్రవ్యాలతో, బహుభీజ పండ్ల రసములతో, విశేషముగా పుట్టతేనెతో, డ్రైఫ్రూట్స్‌తో, అభిషేకాలు చేశారు. అనంతరం "త్రయంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం "నామం స్మరిస్తూ "భక్తుల సంపూర్ణ ఆరోగ్యం కోసం వీభూదితో మల్లన్నకు బస్మాభిషేకం చేశారు.

**"బిల్వ దళములతో"-భిల్వార్చన, "కాశీ" నుండి తెచ్చిన "రుద్రాక్షలు..**

రుద్రాక్షమాలలతో" పరమేశ్వరునికి విశేష అలంకారం చేశారు."శివాష్టోత్తరముతో" శతనామ రుద్రాక్షలతో పండితులు అష్టోత్తరము చేశారు. ధూప-దీప-నైవేధ్యాలు సమర్పించి నీరాజన మంత్ర పుష్పములతో "పరమేశ్వరుని" విశేషముగా ఆరాధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, పండితులు రాజేశ్వర్, గోవర్ధన్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ, మహేష్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం



**తిరుమల, నవంబర్ 18 (ఆంధ్రపత్రిక):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి గత కొన్ని రోజులుగా తిరుమలలో ఏర్పడిన రద్దీ నేడు చాలా వరకు తగ్గింది. సోమవారం 62,085 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 21,335 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో 3.78. కోట్ల రూపాయల సమర్పించారు. ఇక టైం స్లాట్ దర్శనానికి కంపార్ట్మెంట్లో వేచి ఉండక గంటలోపు శ్రీవారి దర్శనం అవుతుంది. దర్శన్ టికెట్ లేని భక్తులకు సుమారు 8 గంటల సమయం దర్శనానికి పడుతుంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ కలిగిన భక్తులు రెండు గంటలు లోగా శ్రీవారి దర్శనం పొందారు.

## మహిళల భద్రతకు చంద్రబాబు పెద్దపీట



- వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు
- 18 మంది మహిళల మిస్సింగ్ కేసులను ఛేదించిన పోలీసులు
- ఏపీ పోలీసులను చూసి నేను గర్వపడుతున్నా..
- విజయవాడ పోలీసులకు హ్యాట్సాఫ్ చెప్పిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్..

**అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక):** మహిళల భద్రత, వారి హక్కులు పరిరక్షించేందుకు ఏపీ పోలీసులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. అలాగే మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖకు పూర్తి మద్దతు ఉంటుందని ఆయన చెప్పు కొచ్చారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పవన్ కల్యాణ్ మరోసారి ధ్వజమెత్తారు. వారి అదృశ్యంపై ఒక్క ప్రకటనా జగన్ సర్కార్ చేయలేదని ఆయన మండిపడ్డారు.

కానీ ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా 18 మంది మహిళలకు సంబంధించిన మిస్సింగ్ కేసులను ఛేదించిన విజయవాడ సిటీ పోలీసులకు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ అమలు చేస్తామని ముందే చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో కేసులు ఛేదించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హోంమంత్రిత్వ శాఖకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ఏపీ పోలీసులను చూసి తాను గర్వపడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి అన్నారు. పౌరులు సైతం చురుకుగా, అప్రమత్తంగా ఉంటూ మన గ్రామాలు, పట్టణాలు, నగరాలను సురక్షితంగా మార్చుకోవాలని, వాటిని మరింత భద్రంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుపతి, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వార్చన సేవ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులోభాగంగా ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6 నుంచి 12 గంటల వరకు లక్ష బిల్వార్చన సేవ జరిగింది. ఇందులో లక్ష బిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖర స్వామివారి ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీని మేధావులు మెచ్చుకుంటున్నారు

- బిజెపికి ప్రజలు దగ్గరవుతున్నారు...
- రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ సుశీలరావును పార్టీలోకి ఆహ్వానించిన పురంధేశ్వరి



దేశవ్యాప్తంగా మేధావులంతా ప్రధాని నరేంద్ర మోడీని మెచ్చుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.దేశ వ్యాప్తంగా మేధావులంతా బిజెపికి దగ్గరవుతున్నారని ఆమె పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కు చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావును మంగళవారం పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. విజయవాడలోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురంధేశ్వరి మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం పని చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొందని వాటి పరిష్కారంలో ఆ పార్టీ విఫలమయిందన్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడు మోడీ పాలనలో భారతదేశ ముఖచిత్రం కనిపిస్తుంద న్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందడానికి మూలకారకులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తింపు పొందారన్నారు. ఫలితంగానే మేధావులు ఆయన్ను మెచ్చు కుంటూ బిజెపికి దగ్గరవుతున్నారన్నారు.దానిలో భాగంగానే మచిలీ పట్నం చెందిన రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పూర్వపు ఆర్ఎస్ఎస్ కార్యకర్త సాయన సుశీలరావు పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఆయన రాకతో కృష్ణా జిల్లాలో బిజెపి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. సాయన సుశీలరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో నలు దిక్కులా బలోపేతం అవుతుందన్నారు. మోడీ పాలనా దక్షతను ప్రపంచ దేశాలు కీర్తిస్తున్నాయన్నారు. రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో మన దేశం బలమైన స్థిరత్వాన్ని పొందుపరచుకోడానికి నరేంద్ర మోడీ కారణభూతుడయ్యారన్నారు. ఓ భారతీయుడిగా తాను ఆయన నాయకత్వంలో పనిచే యాలనే అభిలాషతో వున్నానన్నారు. అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పార్లమెంటు సభ్యురాలు పురంధేశ్వరి ఎంతో చాకచక్యంగా రాష్ట్రంలో పనిచేస్తుందన్నారు. ఎన్‌డిఏ కూటమిలో పురంధేశ్వరి పాత్ర ఎంతో అభినందనీయమన్నారు. కూటమి పాలనలో అమరావతితో పాటు కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం అభివృద్ధిని కాంక్షించి తాను బిజెపిలో పనిచేయదలిచానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజబాబు, మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ ,ప్రముఖ న్యాయవాది కూనపురెడ్డి శ్రీనివాస్, మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు సూరిశెట్టి హరికృష్ణ, పార్టీ నాయకులు డి.శ్రీరామచంద్ర మూర్తి, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపోత్సవం, సంకట హర చతుర్థి



అర్చక స్వాములతో ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు



నిజాంపేట్ శివాలయంలో దీపోత్సవం



దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

**హైదరాబాదు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకుని గరికతో పూజిస్తే సకల విఘ్నాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మంగళవారం సంకట హర చతుర్థి, సహస్ర దీపాలంకరణ సేవ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించి పరవశించిపోయారు. శివుని జన్మ నక్షత్రం కావున శివలింగం, మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సంకట హర చతుర్థి కావున విఘ్నేశ్వరుని బొమ్మలతో మహిళల బృందం ముగ్గులు వేసి భక్తులను ఆకట్టుకున్నారు. రాజేందర్ పరమేశ్వరునికి సమర్పించిన ఉయ్యాలలో స్వామివారికి పవళింపు సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్, శంకర మల్లిఖార్జున శర్మ, మహేష్ పామర్తి సౌజన్య, కలిదిండి పద్మ, కుసుమ, సరిత, పుష్పలత, సత్యరాణి, సుభాషిణి, జానకి, తులసీ గోవర్ధని తదితరులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో దీపాలంకరణ సేవ దీపోత్సవం అందునా శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మరియూ సంకట హర చతుర్థి మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన మంగళవారం రావటంతో భక్తులు పరవశించి పోయారు. రాజేందర్, శ్రీరామ్ కుమార్, సూర్యనారాయణ, సత్యనారాయణ, మురళీ మోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com